


# అక్షరకలం

epaper. aksharakalam. com

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక

సంపుటి : 18 సంచిక : 380 | 27-03-2026 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00


# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

- ఆరోగ్యశ్రీ కింద 600 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు
- ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించాం
- విద్యవైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం
- సిఎంఆర్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేశారు
- అన్ని బాగోతాలు బయటపెట్టబోతున్నాం
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి

2లో





గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాసు పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు.

27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు.

పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత



ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు.




## తెరుచుకున్న హోర్ముజ్ జలసంధి

### సరుకు రావాణాకు ఇరాన్ అనుమతి

భారత్‌తో సహా మిత్ర దేశాలకు హోర్ముజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. హోర్ముజ్ ద్వారా సరుకు రవాణా నౌకల రాకపోకలకు అనుమతి ఇచ్చినట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి ప్రకటించారు. భారత్, చైనా, రష్యా, ఇరాక్, పాకిస్తాన్‌లకు సరుకు రవాణాకు అనుమతి లభించింది. అబ్బాస్ అరఘ్చి స్పందన గురించి ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ ఒక ప్రకటనలో తెలిపింది.

వార్త 2లో



## అమెరికాను ఎదుర్కొనేలా ఇరాన్ ఎత్తులు

### ఖర్గ్ ఐలాండ్‌లో బారగీ మందుపాతరలు

ఇరాన్‌కు అత్యంత కీలకమైన ఖర్గ్ ఐలాండ్ ను స్వాధీనం చేసుకునే ఉద్దేశంతో పర్షియన్ గల్ఫ్‌లో అమెరికా తన బలగాలను మోహరిస్తోందని వార్తలు వస్తున్న ఈనేపథ్యంలో ఖర్గ్‌ను రక్షించుకునేందుకు ఇరాన్ సిద్ధమైంది. ఇందుకోసం అమెరికా దళాలను అక్కడ అడుగుపెట్టనీయకుండా ఇరాన్ భారీగా మందుపాతరలు అమర్చినట్లు సమాచారం.

వార్త 2లో



## వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో పురుగుల భోజనం

ప్రైవేటురంగ చమురు సంస్థ నయారా ఎనర్జీ వినియోగదారులకు షాకిచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచేసింది. లీటరు పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 చొప్పున పెంచింది.

వార్త 2లో

## ఆరోగ్యశ్రీపై అబద్ధాలు చెప్పే ప్రయత్నం

### మైక్ కట్ చేయడం ద్వారా నిజాలు దాచారు
### మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సంబంధించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై ఎమ్మెల్యే హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా తమ గళాన్ని వినిపించేం దుకు ప్రయత్నించిన ప్పటికీ, మైక్ ఇవ్వకపోవడంపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైకులు కట్‌చేసి తాము చెప్పాల నుకున్న వాస్తవాలను సభ దృష్టికి తీసుకురాకుండా ప్రభుత్వం అడ్డుపడు తోందన్నారు.





## రాష్ట్రంలో ఇంధన కొరత లేదు

వార్త 2లో

## వినియోగదారులకు షాక్

### పెట్రో, డీజిల్ ధరలు పెంచి నయారా

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ప్రైవేటురంగ చమురు సంస్థ నయారా ఎనర్జీ వినియోగదారులకు షాకిచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచేసింది. లీటరు పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 చొప్పున పెంచింది. పెరిగిన ధరలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. ఆయా రాష్ట్రాలు విధించే వ్యాట్ ఆధారంగా ఈ పెంపు వర్తిస్తుంది. కొన్ని రాష్ట్రాల్లో ఈ పెంపు గరిష్ఠంగా రూ.5.30 వరకు ఉంటుంది. దేశవ్యాప్తంగా లక్షకు పైగా పెట్రోల్ పంపులు ఉండగా.. రష్యా చమురు సంస్థ అయిన రాస్‌నెఫ్ట్‌కు చెందిన నయారా ఎనర్జీ 6,967 పెట్రోల్ పంపులను ఆపరేట్ చేస్తోంది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరిగిన నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలను సవరించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. మరో ప్రముఖ ప్రైవేటురంగ చమురు సంస్థ రిలయన్స్-బీపీ మాత్రం పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి మార్పూ చేయలేదు. దేశవ్యాప్తంగా 2,185 ఔట్‌లెట్లను జియో-బీపీ నిర్వహిస్తోంది. సుమారు 90 శాతం మార్కెట్ వాటా కలిగిన ప్రభుత్వరంగ చమురు కంపెనీలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ మాత్రం సాధారణ పెట్రోల్, డీజల్ ధరల్లో ఎలాంటి మార్పూ చేయలేదు. ప్రీమియం పెట్రోల్ ధరను మాత్రం రూ.2.30 మేరకు ఇటీవల సవరించాయి. ఇండస్ట్రియల్ డీజిల్‌ను లీటరుకు రూ.22 చొప్పున పెంచాయి.



వార్త 2లో

## భద్రాచలం అభివృద్ధికి మొత్తం రూ.586 కోట్ల నిధులు

మొదటి దశలో రూ.351 కోట్లతో పనులు ప్రారంభం

నేటు కళ్యాణోత్సవానికి హాజరవుతున్న సిఎం రేవంత్

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



2 లో..

## బస్సు ప్రమాద ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

# తెరుచుకున్న హోర్ముజ్ జలసంధి

## సరుకు రావాణాకు ఇరాన్ అనుమతి

**టెహ్రాన్, అక్షరకలం ప్రతినిధి**

భారత్‌తో సహా మిత్ర దేశాలకు హోర్ముజ్ జలసంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. హోర్ముజ్ ద్వారా సరుకు రవాణా నౌకల రాకపోకలకు అనుమతి ఇచ్చినట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి ప్రకటించారు. భారత్, చైనా, రష్యా, ఇరాక్, పాకిస్తాన్‌లకు సరుకు రవాణాకు అనుమతి లభించింది. అబ్బాస్ అరఘ్చి స్పందన గురించి ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ ఒక ప్రకటనలో తెలిపింది. హోర్ముజ్ జలసంధిని తెరవాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ అభ్యర్థించారు. దీని నేపథ్యంలోనే ఇరాన్ ఈ చర్య తీసుకున్నట్లు సమాచారం. మధ్యప్రాచ్యంలో యుద్ధాన్ని ముగించాలని గుటెర్రెస్ అమెరికా, ఇజ్రాయిల్‌లను కోరారు. 'హోర్ముజ్ జలసంధిని మూసివేయడం చమురు, గ్యాస్ రవాణాను స్తంభింపజేస్తోంది. ఈ ప్రాంతంలో, వెలుపల పౌరులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు, అభద్రతతో జీవిస్తున్నారు. సంఘర్షణ పరిణామాలను తగ్గించడానికి పోరాటాన్ని ముగించడమే సరైన నిర్ణయం' అని గుటెర్రెస్ ఒక ప్రకటనలో రాశారు.

# అమెరికాను ఎదుర్కొనేలా ఇరాన్ ఎత్తులు

## ఖర్గ్ ఐలాండ్‌లో బారగీ మందుపాతరలు

**టెహ్రాన్, అక్షరకలం ప్రతినిధి**

ఇరాన్‌కు అత్యంత కీలకమైన ఖర్గ్ ఐలాండ్ ను స్వాధీనం చేసుకునే ఉద్దేశంతో పర్షియన్ గల్ఫ్‌లో అమెరికా తన బలగాలను మోహరిస్తోందని వార్తలు వస్తున్న ఈనేపథ్యంలో ఖర్గ్‌ను రక్షించుకునేందుకు ఇరాన్ సిద్ధమైంది. ఇందుకోసం అమెరికా దళాలను అక్కడ అడుగుపెట్టనీయకుండా ఇరాన్ భారీగా మందుపాతరలు అమర్చినట్లు సమాచారం. వాటితో విధ్వంసకర ఉచ్చులు పన్నుతోందని తెలుస్తోంది. అంతేకాకుండా అక్కడికి భారీగా బలగాలను కూడా తరలిస్తున్నట్లు అంతర్జాతీయ వార్తా కథనం వెల్లడించింది. హర్మూజ్ జలసంధిని తెరిపించేలా ఒత్తిడి తెచ్చేందుకు ఖర్గ్‌ను ఓ సాధనంగా వాడాలని ట్రంప్ యంత్రాంగం యోచిస్తోంది. పశ్చిమాసియా ప్రాంతంలోని ఓ దేశం సహకారంతో ద్వీపాలను ఆక్రమించుకోవాలని మా శత్రువులు సన్నాహాలు చేస్తున్నారన్న నిఘా సమాచారం ఉంది. శత్రువుల కదలికలను మేం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. శత్రువు ఒక్క అడుగు ముందుకువేసినా.. పశ్చిమాసియాలోని ఆ దేశంలోని కీలక మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఎడతెగని దాడులు చేస్తాం అని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఎంబీ ఘలిబాఫ్ ఇప్పటికే హెచ్చరికలు చేశారు. అమెరికా సైనికులు, కమాండర్ల ఆచూకీ చెప్పండంటూ పశ్చిమాసియా దేశాలకు ఇరాన్ (ఎసజీని) విజ్ఞప్తి చేసింది. అమెరికా స్థావరాలపై తాము దాడులు చేస్తుండటంతో అక్కడున్న యూఎస్ సైనికులు ఇతర ప్రాంతాల్లో ఆశ్రయం పొందుతున్నారని ఇరాన్ వెల్లడించింది. పశ్చిమాసియా దేశాల ప్రజలు వారి ఆచూకీని వెల్లడించాలని కోరుతున్నాం. అలాగే మీ భద్రత కోసం వారిని బహిష్కరించండని అడిగింది. తమ దాడుల్లో దెబ్బతిన్న అమెరికా స్థావరాలు నిర్జన ప్రాంతాలుగా మారాయని పేర్కొంది. 13 సైనిక స్థావరాలు దెబ్బతిన్నాయని వెల్లడించింది. భూతల దాడుల వార్తల నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్ సైన్యాన్ని ఇరాన్ హెచ్చరించింది. నెతన్యాహు, ట్రంప్ చేస్తోన్న మోసానికి మీ పిల్లలను బలిచేయకండంటూ హెచ్చరించింది.

# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

## ఆరోగ్యశ్రీ కింద 600 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు

## ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించాం

## విద్య,వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం

## సిఎంఆర్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేశారు

## అన్ని బాగోతాలు బయటపెట్టబోతున్నాం

## అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాసు పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ



విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకు వస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.2,046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు. టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు. విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు.

# వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో పురుగుల భోజనం

## ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షల జరిమానా విధింపు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికుడికి చేదు అనుభవం ఎదురైంది. అతడికి అందించిన భోజనంలో పురుగులు కనిపించాయి. దీంతో రైల్వే శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షల జరిమానా విధించింది. పట్నా-టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించిన రితేష్ కుమార్ అనే ప్రయాణికుడికి ఈ అనుభవం ఎదురైంది .రితేష్ కుమార్ మార్చి 15వ తేదీన పట్నా-టాటానగర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించారు. ఆ సమయంలో రితేష్‌కు అందించిన భోజనంలోని పెరుగులో పురుగులు కనిపించాయి. దీంతో షాకైన రితేష్ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. రైల్వే సిబ్బంది కూడా ఆ భోజనాన్ని పరిశీలించారు. ఈ మొత్తం తతంగాన్ని రితేష్ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. వీడియోపై రైల్వే మంత్రిత్వ శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఐఆర్‌సీటీసీకి రూ.10 లక్షలు జరిమానా విధిస్తున్నట్టు తెలిపింది. అలాగే ఆ రైల్లో కేటరింగ్ చేసిన ఫుడ్ సర్వీస్ ప్రొవైడర్‌కు రూ.50 లక్షల జరిమానా విధించడంతో పాటు అతడి కాంట్రాక్టును కూడా రద్దు చేసింది. రైల్వే ప్రయాణికుల భద్రతకే తమ మొదటి ప్రాధాన్యం అని తేల్చి చెప్పింది.

# ఆరోగ్యశ్రీపై అబద్ధాలు చెప్పే ప్రయత్నం

## మైక్ కట్ చేయడం ద్వారా నిజాలు దాచారు

## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సంబంధించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై ఎమ్మెల్యే హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా తమ గళాన్ని వినిపించేం దుకు ప్రయత్నించినప్పటికీ, మైక్ ఇవ్వకపోవడంపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైకులు కట్‌చేసి తాము చెప్పాలనుకున్న వాస్తవాలను సభ దృష్టికి తీసుకురాకుండా ప్రభుత్వం అడ్డుపడు తోందన్నారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ఆరోగ్యశ్రీ ఖర్చుల పెంపుపై ప్రభుత్వం



గొప్పలు చెప్పుకుంటోంది. 2014 జూన్ 2 నాటికి ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.32 కోట్లు ఖర్చయ్యేవి. 2023 నాటికి ఇది రూ.68 కోట్లకు చేరుకుంది. కానీ.. ప్రభుత్వం రూ.89 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెబుతోంది. జనాభా పెరుగుదల, వైద్య ఖర్చుల పెరుగుదల దృష్ట్యా ఈ పెంపు సహజం, ఇందులో కాంగ్రెస్ కొత్తగా సాధించిన ఘనతేమీ లేదు. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే ఆరోగ్యశ్రీ ఖర్చులు బాగా పెరిగిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, పనులు చేపట్టిన ఆసుపత్రుల నిర్మాణానికి ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఆ ఆస్పత్రులన్నీ పూర్తై ప్రజలకు మెరుగైన సేవలు అందేవి. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మరింత అండగా నిలవాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ అదాయంలో వాటాను పెంచి నిధులను సమకూర్చింది' అని అన్నారు.

# రాష్ట్రంలో ఇంధన కొరత లేదు

## ప్రజలు ఆందోళనకు గురి కావద్దు

## పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

**హైదరాబాద్,**

రాష్ట్రంలో ఇంధన నిల్వలు ఉన్నాయని.. దీనిపై ఆందోళన అవసరం లేదని ప్రజలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. బుధవారం 2,123 ట్యాంకర్స్ పెట్రోల్ సరఫరా చేశామన్నారు. అలాగే 10,799 లీటర్లు సరఫరా చేశారని వివరించారు. యావరేజ్‌గా 5,883 లీటర్ల పెట్రోల్ వినియోగం ఉంటే.. బుధవారం ఒక్క రోజే 84 శాతం అధికంగా పెట్రోల్ సరఫరా చేశారని చెప్పారు. 22,127 కిలో లీటర్ల డీజిల్ ఆయిల్ కంపెనీలు సరఫరా చేశాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ 596 అవుట్ లెట్స్ ఉన్నాయని అన్నారు. ప్రతీ బంక్‌లో పౌరసరఫర, సివిల్ సప్లై, రెవెన్యూ, పోలీస్, లీగల్ మెట్రాలజీ అధికారుల బృందం పరిశీలన చేస్తుందని తెలిపారు. బుధవారం కంటే.. గురువారం పెట్రోల్ బంకుల వద్ద రద్దీ తగ్గిందన్నారు. రాష్ట్రంలో గృహ వినియోగంలో 1,28,24,087 ఎల్పీజీ కనెక్షన్లు ఉన్నాయని.. ప్రతీ రోజు 2,20,000 గ్యాస్ బుకింగ్స్ జరుగుతున్నాయని పేర్కొన్నారు. బుధవారం ఒక్క రోజే 2,19,980 సిలిండర్లు సరఫరా చేశామన్నారు. వినియోగదారులు అధికంగా బుకింగ్స్ చేయడం వల్ల కొంత ఇబ్బంది ఏర్పడుతుందని స్టీఫెన్ రవీంద్ర వివరించారు. అలాగే 1,03,275 పైప్ న్యాచురల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్లు ఉన్నాయని చెప్పారు. 2,78,418 క్యూబిక్ మీటర్లు సరఫరా చేస్తున్నారని తెలిపారు. కేంద్రం ఆదేశాల మేరకు పీఎన్జీ, సీఎన్జీని విస్తరించాల్సి ఉందని చెప్పారు. 24 గంటల్లో ప్లాంట్లకు అనుమతి ఇవ్వడంతో పాటు పలు రాయితీలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందని స్టీఫెన్ రవీంద్ర వివరించారు.

# భద్రాచలం అభివృద్ధికి మొత్తం రూ.586 కోట్ల నిధులు

## మొదటి దశలో రూ.351 కోట్లతో పనులు ప్రారంభం

## నేటు కళ్యాణోత్సవానికి హాజరవుతున్న సిఎం రేవంత్

## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**భద్రాచలం, అక్షరకలం ప్రతినిధి**

శ్రీ రాముడు నడయాడిన భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో నిధులు మంజూరు చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొదటి దశలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు తెలంగాణ సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మొత్తం రూ.586 కోట్లతో రామాలయంతో పాటు భద్రాచలం పట్టణాభివృద్ధిని మూడు దశల్లో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలోని మిథిలా కళ్యాణ మండపం వేదికగా స్వామివారి కళ్యాణం జరుగుతుంది. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి తుమ్మల పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. శ్రీసీతారామచంద్రస్వామి దంపతులకు ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సీఎం రేవంత్ రెడ్డి సమర్పించనున్నారని తెలిపారు. అందుకు శుక్రవారం భద్రాచలానికి సీఎం రేవంత్ వస్తున్నారన్నారు. ఆయనకు ప్రజల తరపున ఘనంగా స్వాగతం పలుకుతామని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటీ, ఎయిర్ పోర్టు ఏర్పాటు దిశగా అడుగులు వడివడిగా పడుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరిలో నావిగేషన్ సిస్టమ్ ఏర్పాటుకు అవకాశం ఉందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే పనులు చేపట్టినట్లు చెప్పారు. సీతారాముల కళ్యాణం వీక్షించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లపై దేవాలయం అధికారులు, సిబ్బందికి మంత్రి తుమ్మల దిశా నిర్దేశర చేశారు.

# బస్సు ప్రమాద ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

## మృతులు కుటుంబాలకు సంతాపం..

## కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ దిగ్భ్రాంతి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

మార్కాపురం జిల్లా రాయవరం రోడ్డు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనలో 13 మంది మృతిచెందడం, 20 మందికి తీవ్రగాయాలు కావడంపై సీఎం రేవంత్ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి ట్వీట్ చేశారు. నిర్మల్ నుంచి నెల్లూరు వైపు బస్సు వెళుతున్న నేపథ్యంలో మృతిచెందిన, గాయపడిన వారి వివరాలను తెలుసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశించారు. ఏపీ అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించాలని ఆజ్ఞాపించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ సీఎస్ సాయిప్రసాద్‌తో ఆయన మాట్లాడారు. ప్రమాదం గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్సు ప్రమాదంపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తీవ్ర దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని, ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరపాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు. ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం వద్ద తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ ఢీకొనడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 13 మంది సజీవ దహనమయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు,÷ర్ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# రాన్ టోల్ ఫీజు వసూలు చేస్తోందా.. హోర్ముజ్‌లో నౌకలు నగదు చెల్లిస్తున్నాయా..

**హైదరాబాద్,**

పశ్చిమాసియాలో చమురు సరఫరాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ నియంత్రిస్తున్న సంగతి తెలిసిందే. హోర్ముజ్‌ను ఇరాన్ మూసివేయడంతో పలు దేశాలు ఇంధన సంక్షోభంలో చిక్కుకున్నాయి. అయితే ఈ జలసంధిని భారత్ సహా ఐదు మిత్ర దేశాల కోసం తెరుస్తున్నట్టు తాజాగా ఇరాన్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో మరో సంచలన వార్త బయటకు వచ్చింది. హోర్ముజ్ గుండా ప్రయాణించే నౌకల నుంచి ఇరాన్ రివల్యూషనరీ గార్డులు (×=+జ) చాలా రోజుల నుంచి అనధికారికంగా టోల్ ఫీజు వసూలు చేస్తున్నారట. హోర్ముజ్‌లో ఇరాన్ రివల్యూషనరీ గార్డులు అనధికారికంగా టోల్ బూత్ వ్యవస్థను నడపుతున్నారని షిప్పింగ్ న్యూస్ వెబ్‌సైట్ 'లాయిడ్స్‌లిస్ట్' పేర్కొంది. మార్చి 13వ తేదీ నుంచి ఆ ఫీజులు వసూలు చేస్తున్నట్టు తెలిపింది. ఐఆర్‌జీసీ నిర్దేశించిన ఫీజు కట్టి ఇప్పటివరకు 26 నౌకలు హోర్ముజ్ దాటినట్టు 'లాయిడ్స్‌లిస్ట్' వెల్లడించింది. ఫీజు కట్టిన తర్వాత కూడా ఆ నౌకలు ఎప్పటిలా సాధారణ మార్గంలో ప్రయాణించలేదట. ఇరాన్ అధికారులు అనుమతించిన మార్గంలోనే ప్రయాణించాయట .పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ప్రారంభమైన నాటి నుంచి భారత్‌కు రావాల్సిన ఐదు నౌకలు హోర్ముజ్‌ను దాటాయి వాటిల్లో ఇప్పటికే మూడు భారత పోర్టులకు చేరుకున్నాయి. మరో రెండు నౌకలు ఈ వారాంతానికి చేరుకోబోతున్నాయి. అయితే భారత్‌కు చెందిన నౌకలు కూడా ఈ టోల్ ఫీజులు చెల్లించాయా, లేదా అనే విషయంలో క్లారిటీ లేదు.

# భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా నిసంగి విద్యాసాగర్ గెలుపు



యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ఆవరణలో గురువారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నిసంగి విద్యా సాగర్, తన సమీప ప్రత్యర్థి నాగారం అంజయ్య పై రెండు ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అధ్యక్ష స్థానానికి నిసంగి విద్యా సాగర్, నాగారం అంజయ్య, కొలుపుల కమలాకర్ లు పోటీ పడగా విద్యా సాగర్ కు 64 ఓట్లు, నాగారం అంజయ్య కు 62 ఓట్లు,కొలుపుల కమలాకర్ కు ..... ఓట్లు వచ్చాయి. దీంతో భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నిసంగి విద్యా సాగర్ గెలుపొందినట్లు ఎన్నికల అధికారి జిట్టా భాస్కర్ రెడ్డి తెలిపారు. బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ స్థానానికి మేడబోయిన యాదగిరి, జాయింట్ సెక్రట్రీగా యు. సురేష్ గెలుపొందారని ఎన్నికల అధికారి తెలిపారు.

# అక్రమ అరెస్టులకు ఎస్ఎఫ్ఐ అదరదు.. బెదరదు

## కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్

## డివైఎఫ్ఐ నాయకుల అరెస్టు గర్హనీయం

## నల్లగొండలో ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

అక్షరకలం నల్లగొండ




రాష్ట్రంలో విద్యార్థి, నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం గళమెత్తుతున్న నాయకులను అక్రమ అరెస్టులు చేయడం ద్వారా ఉద్యమాలను ఆపలేరని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్ హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగ సమస్యల పరిష్కరిస్తామని హామీలు గుప్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక వాటిని గాలికొదిలేసిందని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అతి తక్కువ నిధులు కేటాయించడాన్ని ఆయన తప్పుబట్టారు. గతంలో నియంతృత్వ పోకడలు అవలంబించిన కేసీఆర్ ప్రభుత్వానికి విద్యార్థుల పోరాటాల వల్లే గద్దె దిగాల్సిన పరిస్థితి వచ్చిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తే అదే గతి పడుతుందని హెచ్చరించారు. నిరుద్యోగ సమస్యలపై పోరాడుతూ అసెంబ్లీ ముట్టడికి వెళ్లిన డివైఎఫ్ఐ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. ప్రజా పాలనలో అక్రమ అరెస్టులు ఉండవని చెప్పిన ముఖ్యమంత్రి, పోలీసులతో రాజ్యాన్ని ఏలుతున్నారని శంకర్ ప్రశ్నించారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని, అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా యువతను ఏకం చేసి పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డివిజన్ కార్యదర్శి మారుపాక కిరణ్, డివిజన్ ఉపాధ్యక్షులు నవదీప్ ?పట్టణ నాయకులు అదిల్, వరుణ్, యువరాజ్, మధు, శివ, మహిళా నాయకురాలు సంధ్య, కావ్య, స్పందన, పావని, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌళిక సదుపాయాలు కల్పించాలి.

## నెల రోజుల్లో పనులు పూర్తి చేయాలి....

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట అక్షరకలం




సూర్యాపేట పట్టణంలోని కేసారం వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌళిక సదుపాయాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రెవెన్యూ, మున్సిపల్, హౌసింగ్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రజల కోసం నిర్మించిన రెండు పడకల గదుల ఇళ్లలో మౌళిక సదుపాయలు అయిన తాగునీరు, విద్యుత్ మొదలైన సదుపాయాలను నెల రోజుల్లో పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ఆదేశించారు. వాటర్ ట్యాంక్ లకు కనెక్షన్ల పనులు పూర్తి చేసి నీటిసరఫరా జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిద్ధార్థ, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, గుత్తేదారులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ దొంగతనం కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం



గత ఏడాది కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఓ ట్రాక్టర్ దొంగతనం కేసులో నల్లగొండ జిల్లా నార్కెట్‌పల్లి పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. అంతర్రాష్ట్ర దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 2.50 లక్షల విలువైన ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ?2025 సంవత్సరం 8 నెల 7 వ తేదీన తెల్లవారుజామున దాసరిగూడెం గ్రామంలో నిలిపి ఉంచిన టీఎస్ 05 ఎఫ్ ఎన్ 8272 నెంబర్ గల ట్రాక్టర్ అదృశ్యమైంది. బాధితుడు నకరేకంటి రమేష్ ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ?నార్కెట్‌పల్లి సీఐ కె. నాగరాజు పర్యవేక్షణలో ఎస్సై పి. విష్ణుమూర్తి నేతృత్వంలోని ప్రత్యేక బృందంతో సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు నిందితులను గుర్తించి, గురువారం వారిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ నిందితులలో? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా కరుచోళ గ్రామానికి చెందిన మదన రవీంద్రనాథ్ రెడ్డి (35), ?ఎన్నిరెడ్డి బాపిరెడ్డి (40) అనే నిందితులు ఉన్నారు.? వీరి వద్ద నుండి దొంగిలించిన ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు, వారిని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. సుదీర్ఘ కాలం తర్వాత నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై విష్ణుమూర్తిని మరియు పోలీసు సిబ్బందిని సీఐ నాగరాజు ప్రత్యేకంగా అభినందించారు.

# అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల సుడిగాలి దాడి

## ట్రాక్టర్, టిప్పర్ స్వాధీనం -- నిందితులపై కేసులు నమోదు

మహ్మదాబాద్/గండీడ్, మార్చి 26. అక్షర కలం :

మహ్మదాబాద్ మరియు గండీడ్ మండలాల్లో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు సుడిగాలి దాడులు నిర్వహించారు. నిన్న రాత్రి గస్తీ సమయంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వాహనాలను తనిఖీ చేయగా, అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్ మరియు ఒక టిప్పర్‌ను పోలీసులు పట్టుకున్నారు. పట్టుబడిన వాహనాలను మహ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించి స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా ఇసుక తరలింపుకు పాల్పడుతున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణాపై ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి సహజ వనరులను దోపిడీ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు.

# హజ్ యాత్రికులకు, హజ్ సొసైటీ ఆధ్వర్యంలో, పరీక్షలు.

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మార్చ్,26)



నారాయణపేట జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ జయ చంద్ర మోహన్ మరియు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మంజుల జి.ఆర్. రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యి. హజ్ యాత్రికుల వాక్సినేషన్ వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగినది ఈ యొక్క శిబిరంలో 15 మంది హజ్ యాత్రికులకు వ్యాక్సిన్ వేయడం జరిగినది. ఇందులో 7 మంది మహిళలు ఉన్నారు. హజ్ యాత్రికులకు నిన్న మెడికల్ స్క్రీనింగ్ టెస్ట్ మరియు ఈ రోజు వాక్సినేషన్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి దర్గాహ్ హజ్రత్ తకి బాబా, సజ్జాదా నషీన్ జనాబ్ సయ్యద్ షా, గియాసుద్దీన్ ఖాద్రీ, కోలంపల్లి సజ్జాదా వారసుడు జనాబ్ అల్‌హాజ్ సయ్యద్ షా అహ్మద్ హుసైనీ అష్రఫీ, , నారాయణపేట హజ్ సొసైటీ అధ్యక్షుడు అల్‌హాజ్ అమీరుద్దీన్ అడ్వకేట్ మరియు ప్రధాన కార్యదర్శి జనాబ్ అల్‌హాజ్ ఉస్మాన్ ఉబైదుల్లా సిద్ధీకి అల్లాహ్ అతిథులైన హజ్ యాత్రికులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హజ్ యాత్రికుల కోసం హజ్ సొసైటీ నారాయణపేట ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. అనంతరం ప్రార్థనా సభ నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఈ సంవత్సరం హజ్ యాత్రకు వెళ్తున్న అల్‌హాజ్ మౌలానా గులాం మహ్మద్ రషీది మక్తల్ ప్రసంగిస్తూ, హజ్ సొసైటీ నారాయణపేటను

అభినందించారు. నారాయణపేట జిల్లా ఏర్పడిన తరువాత వరుసగా మూడు సంవత్సరాలుగా జిల్లాకు చెందిన హజ్ యాత్రికులకు ఉత్తమ సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. అలాగే ప్రపంచ శాంతి, దేశం మరియు సమాజం శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో హజ్ సొసైటీ అధ్యక్షుడు అల్‌హాజ్ అమీర?ద్దీన్ అడ్వకేట్, ప్రధాన కార్యదర్శి అల్‌హాజ్ ఉస్మాన్ ఉబైదుల్లా ముజాహిద్ సిద్ధీకి తో పాటు హజ్ సొసైటీ సభ్యులు అల్‌హాజ్ మహ్మద్ అబ్దుల్ సలీమ్ అడ్వకేట్, అబ్దుల్ అజీమ్ మర్కీ, అబ్దుల్ ఖాదర్, అల్‌హాజ్ మహ్మద్ తకి చాంద్, మున్సిపల్ సభ్యుడు, అల్‌హాజ్ ఇజాజ్ హుస్సేన్ (రిటైర్డ్ సబ్ రిజిస్ట్రార్), ఖాజీ మహ్మద్ తకి ఖరాడీ, మహ్మద్ అజరోద్దీన్, మౌలానా ఫారూక్ మఖాషమ్, మహ్మద్ తకి చాంద్ పీర్ (మున్సిపల్ సభ్యుడు), హాఫిజ్ మహ్మద్ తకి తదితరులు పాల్గొన్నారు.

# కోండ్రోనిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం.... ప్రారంభం....

## - హాజరైన రాష్ట్ర నాయకులు కుంభం శివకుమార్ రెడ్డి....

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మార్చ్,26)

నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని కోండ్రోనిపల్లి గ్రామంలో గురువారం నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో చేసిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం శివకుమార్ రెడ్డి, పేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి,ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్ పి.సుదకర్ ఆధ్వర్యంలో కుంభం శివకుమార్ రెడ్డికి శాలువలతో పూలమాలలతో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి.సుదకర్, పేట ఎమ్మెల్యే పీఏ.మాధవరెడ్డి, మండల అధ్యక్షులు నరహరి , మాజీ అధ్యక్షులు సుదర్శన్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి , ఉప సర్పంచ్ ఆంజనేయులు, వార్డు సభ్యులు మాధవి, రఘు, భాగ్యమ్మ, మొగులయ్య ,లక్ష్మమ్మ, కార్యదర్శి సౌందర్య, హౌసింగ్ ఏఈ జయన్న, నాయకులు బలరాం, గోపాల్ ,రహీంఖాన్, రవీందర్రావు ,భూపాల్, బాలమ్మ జై కృష్ణయ్య, ఆంజనేయులు సునీత ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలతో కొట్టుకుపోయిన రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలి

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే మదన్ మోహన్

ఎల్లారెడ్డి, మార్చి- 26 (అక్షర కలం )



నియోజకవర్గంలో గత వరదల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న లింగంపల్లి ఖుర్ద్ వంతెన, ఆడివిలింగాల్ వంతెనతో పాటు ఇతర పెండింగ్‌లో ఉన్న వంతెనల పరిస్థితిని అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సభ దృష్టికి తీసుకువచ్చారు. లింగంపల్లి ఖుర్ద్, ఆడివిలింగాల్ వంతెనలు నాగిరెడ్డిపేట, లింగంపేట్ ఎల్లారెడ్డి మండలాల మధ్య రాకపోకలకు కీలకంగా పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో రైతుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో, ఈ మార్గాలు రైతులకు అత్యంత ప్రాధాన్యత కలిగినవని, వారి వ్యవసాయ కార్యకలాపాలకు ప్రధాన రవాణా మార్గాలుగా ఉపయోగపడుతున్నాయని వివరించారు. అదేవిధంగా సదాశివనగర్, గాంధారి, రాజంపేట, తాడ్వాయి మరియు రామారెడ్డి మండలాల్లో పాత వంతెనలు సంవత్సరాలుగా తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ నిర్లక్ష్యానికి గురై ఉన్నాయని, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ రోడ్డు భవనాల శాఖల ద్వారా తక్షణమే నిధులు విడుదల చేసి, వంతెనల నిర్మాణాన్ని పూర్తి చేయాల్సిన అత్యవసరతను ఎమ్మెల్యే గుర్తు చేసారు. ఇదే సమయంలో, ఇటీవల వచ్చిన భారీ వరదల కారణంగా మండల కేంద్రాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. కొన్ని కార్యాలయాలు పాతవిగా ఉండగా, మరికొన్ని నిధుల కొరత కారణంగా నిర్మాణంలోనే నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించేందుకు తక్షణ నిధులు మంజూరు చేసి, ప్రభుత్వ కార్యాలయాల మరమ్మత్తులు నిర్మాణ పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. మొత్తంగా, నియోజకవర్గ అభివృద్ధి దృష్ట్యా పెండింగ్‌లో ఉన్న వంతెనలు ప్రభుత్వ భవనాల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వెంటనే నిధులు మంజురు చేయాలనీ ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని కోరారు.

# జిఎస్‌టి సవరణ బిల్లుకు సభ ఆమోదం

## అధికారుల హోదాల పునర్వ్యవస్థీకరించిన ప్రభుత్వం

హైదరాబాద్,

తెలంగాణ శాసనసభలో వస్తు సేవల పన్ను జిఎస్‌టి చట్ట సవరణ బిల్లుకు ఆమోదం లభించింది. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లుపై విస్తృత చర్చ జరిగిన అనంతరం, సభ ఏకగ్రీవంగా దీనిని ఆమోదించింది. ప్రధానంగా పన్నుల విభాగంలోని ఉన్నతాధికారుల హోదాలను పునర్వ్యవస్థీకరించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ మార్పులను తీసుకువచ్చింది. ప్రస్తుతం ఉన్న 'సేల్స్ టాక్స్ కమిషనర్' పోస్టు పేరును ఇకపై 'చీఫ్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్'గా మార్చారు. అలాగే.. అదనపు కమిషనర్ (గ్రేడ్-1) హోదాను 'స్టేట్ టాక్స్ కమిషనర్'గా మారుస్తూ చట్ట సవరణ చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలలోని ఉన్నతాధికారుల హోదాలతో తెలంగాణ అధికారుల హోదాలను సమన్వయం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఈ మార్పుల వల్ల రాష్ట్రానికి ఎలాంటి ఆర్థిక భారం గానీ, నష్టం గానీ ఉండదని స్పష్టం చేశారు. కేవలం పరిపాలనాపరమైన సౌలభ్యం, మెరుగైన కమ్యూనికేషన్ , సమన్వయం కోసమే ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అధికారుల హోదాల్లో మార్పులు చేయడం ద్వారా జీఎస్టీ అమలులో ఎదురయ్యే టెక్నాలజీ పరమైన ఇబ్బందులను అధిగమించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. మంత్రి వివరణతో సంతృప్తి చెందిన సభ, చివరగా బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఆయిల్ సంక్షోభంలో భారత్ !

మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం నేపథ్యంలో భారత్‌లో కరోనాలాంటి దుర్భర పరిస్తితులు రాబోతు న్నాయని ప్రధాని మోడీ చేసిన హెచ్చరిక మనం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితిని సూచిస్తోంది. ఎందుకంటే గల్ఫ్ ఆయిల్ దక్కితే తప్ప ఇక్కడ బండి నడవని పరిస్థితులు ఉన్నాయి. దేశీయంగా మనం గ్యాస్ ఉత్పత్తి చేస్తున్నా... సోలార్ విద్యుత్ పొందుతున్నా మనమింకా స్వయం సమృద్ధి సాధించలేక పోయాం. ఇప్పుడిప్పుడే సోలార్ రంగంలో గణనీయమైన ప్రగతి సాధిస్తున్నాం. అయితే ఆయిల్‌కు ప్రత్నమ్నాయంగా మనం ఎదగడం లేదు. నేచరల్ గ్యాస్ లభ్యత అంతంత మాత్రంగానే ఉంది. చమురు వినియోగంలో రవాణా రంగానిది ప్రథమ స్థానం. రవాణా కార్యకలాపాలలో సహజవాయువు వినియోగం ఆశించిన విధంగా పెరగలేదు. రైల్వేస్‌లో సైతం డీజిల్ వినియోగం ఎక్కువే అయినా 90శాతానికి పైగా రైల్వే లైన్లు విద్యుదీకరణ కావడంతో ఆ చమురు వినియోగం 62శాతానికి తగ్గింది. విద్యుదుత్పాదనలో సహజవాయువుకు ప్రాధాన్యం అంతకంతకూ పెరిగిపోతోంది. వ్యవసాయ రంగంలో సన్నకారు రైతుల సాగు బావులకు విద్యుత్ పంపు సెట్లు అందించడం ద్వారా గ్రామీణ విద్యుత్ సరఫరాకు ఊతమివ్వడం డీజిల్ వినియోగాన్ని తగ్గించడంలో భాగమే. అనేక రాష్ట్రాల్లో వ్యవసాయ పంపుసెట్లు ఇప్పటికీ డీజిల్‌పై ఆధారపడి ఉండగా ఎరువుల కర్మాగారాలు గ్యాస్ ఆధారితంగా ఉన్నాయి. ఎరువుల ఉత్పత్తికి అవసరమైన రసాయనాలు సైతం గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి అవుతున్నాయన్న విషయం విస్మరించలేనిది. ఇరాన్‌తో యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందా అన్నది కూడా సందేహంగానే ఉంది. ట్రంప్ మూర్ఖత్వంపైనే యుద్ధం ముగింపు ఆధారపడి ఉంది. వెనిజులాను చెరపట్టినట్లుగా ఇరాన్‌ను చెరపట్టవచ్చున్న ట్రంప్ ఎత్తుగడలు ఫలించలేదు. ట్రంప్ అంచనాలు తలికిందులు అయ్యాయి. ఇరాన్ ధీటుగా స్పందిస్తోంది. వెంటనే ముగిసినా దాని తాలూకు నష్టాలు భరించి ముందుకు వెళ్లడానికి కనీసం ఓ ఐదారు నెలలు పడుతుంది. ఈ దశలో ఆయిల్ వాడకాలు తగ్గించుకోవడం మంచిది. దేశీయ ఉత్పత్తులను మాత్రమే వాడాలన్న నిబంధన రావాలి. దేశీయ వస్తువులను వాడేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవాలి. రైతులు పండించే పంటలకు తోడు,దేశానికి అవసరమైన పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించాలి. దిగుమతులను తగ్గించు కోవడం లేదా నిలిపి వేయడం అసవరం. మధ్యప్రాచ్య దేశాలలో తరచూ యుద్ధ ఉద్రిక్తతలు నెలకొనడం పరిపాటి. ఈ దేశాల చమురు ఉత్పత్తులపై ఆధారపడ్డ దేశాలు, మరీ ముఖ్యంగా భారత్ యుద్ధ పరిస్థితులు తలెత్తిన ప్రతిసారీ తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటుంది. ఇప్పుడూ అదే జరుగుతోంది. అరబ్ దేశాలు, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఉత్పన్నమైన ప్రతిసారీ చమురు ధరలు పెరుగుతాయి. వెనువెంటనే ద్రవ్యోల్బణం ముమ్మరమవుతుంది. భారత ఆర్థిక వ్యవస్థ పురోగతికి విఘాతం వాటిల్లుతుంది. రాజకీయ అంశాలకు తోడుగా సైనిక సమీకరణలు, దౌత్య వ్యవహారాల విభిన్న సవాళ్ళ మధ్య భారత్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటి వరకు దౌత్యపరంగా భారత్ తడబాటు లేకుండా నెగ్గుకు వస్తోంది. ఎక్కడ తప్పటడుగు వేసినా భారత ఆర్థిక వ్యవస్థ భారీ మూల్యం చెల్లించు కోవల్సివస్తుంది. గోరుచుట్టుపై రోకటిపోటులా తాజా యుద్ధం కారణంగా చమురు ధరల పెరుగుదల, అలభ్యత వంటి ప్రతికూల పరిస్థితులలో భారత్ దెబ్బతింటోంది.. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఇప్పటికే దాడి చేస్తున్నాయి. ప్రస్తుతం ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా–ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధ పరిణామాలను గమనిస్తుంటే ఇదంతా ప్రపంచ వినాశనానికి దారితీసేలా ఉంది. మధ్యప్రాచ్యంలో యుద్ధ భయాలు చెలరేగిన ప్రతిసారీ చమురు ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రపంచంలో వస్తున్న ఒడిదుడుకుల దృష్ట్యా భారత ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలపై భారత ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా బొగ్గు ఉత్పత్తిని పెంచింది. 1990వ దశకంలో సరళీకృత ఆర్థిక విధానాలతో పారిశ్రామికాభివృద్ధి ఇతోధికమయిన కారణంగా చమురు, సహజ వాయువు అవసరాలు మున్నెన్నడు లేని విధంగా పెరిగిపోయాయి. వాటి దిగుమతులపై ఆధారపడడమూ అనూహ్యంగా పెరిగిపోయింది. కీలకమైన విద్యుత్ ఉత్పత్తి




రంగంలో కాలుష్యకారక వాయు ఉద్గారాలను నియంత్రించేందుకు బొగ్గు వినియోగాన్ని తగ్గిస్తూ క్రమేణా సహజవాయువు వినియోగాన్ని అధికం చేశారు. అయితే విద్యుదుత్పాదనకు వినియోగిస్తున్న సహజవాయువు విదేశాల నుంచి దిగుమతి చేసుకునేదే కావడం గమనార్హం. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి అనేది దిగుమతి చేసుకుంటున్న చమురు ధరలపై ఆధారపడి ఉన్నది. రష్యా నుంచి దిగుమతి చేసుకున్న చమురును స్థానిక విపణిలో విక్రయించకుండా విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అరేబియా సముద్ర తీరస్థ ఎనిమిది దేశాలు భారత్‌కు చమురు సరఫరా చేస్తున్నాయి. అదే అమెరికా నుంచి దిగుమతి చేసుకోవడానికి ప్రాధాన్యమిస్తే మార్కెట్ ఆధిపత్య ధోరణితో వ్యవహరించే ఆ ఒక్క దేశంపై మాత్రమే ఆధారపడవల్సి ఉంటుంది. అయితే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసినా ముప్పు తప్పేలా లేదు. రేపు మరెలాంటి ముప్పు వస్తుందో చెప్పలేం. అందువల్ల భారత్ స్వయం సమృద్ధి దిశగా అడుగుల వేయాలి. ప్రజలను అందుకు సన్నద్ధం చేయాలి.

# ఫార్మాసిటి, గ్రీన్ ఫీల్డ్ హైవే భూ భాధితుల సమస్యల పరిష్కారమై రంగారెడ్డి జీల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తో చర్చించిన టిజేఎస్ చీఫ్ కోదండరాం :

## సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నారాయణరెడ్డి :

హైదరాబాద్ : మార్చి 26, ( అక్షర కలం న్యూస్ ):

ఫార్మా సిటీ మరియు గ్రీన్ ఫీల్డ్ హైవే భూ బాధితు ల సమస్యల పరిష్కారానికి సంబంధించి తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ని మంగళవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయం లో కలసి చర్చించారు.ఈ సందర్భంగా భూ సేకరణలో నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోదండరాం కలెక్టర్ ను



కోరారు. గత ప్రభుత్వంలో జరిగిన బలవంతపు భూ సేకరణ వల్ల నష్టపోయిన రైతులకు తగిన న్యాయం జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. వివాదాల్లో ఉన్న భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే ఫార్మా సిటీ భూసేకరణ జరిగిన కుర్మిద్ద, తాటిపర్తి, నానక్‌నగర్, మేడిపల్లి గ్రామాలను సందర్శించి రైతులతో సమావేశమై వారి గ్రామాల సమస్యలను తెలుసుకోవాలని కలెక్టర్ గారిని కోరారు. ఈ విషయాలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, త్వరలో రైతులతో సమావేశమై సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దారా సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త రవి, కార్యదర్శులు సామ నిరంజన్, నాగని రామకృష్ణ మరియు బాధిత గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# గిరిజన ఉత్పత్తుల మార్కెట్

## గ్రామీణ జీవనోపాధికి సాధికారత

## ఐటీడీఏ పీఓ.రాహుల్, మరో నూతన ఆవిష్కరణ






అక్షర కలం / భద్రాచలం

భద్రాచలంలో గిరిజన మ్యూజియం హాట్ టాపిక్. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు సజీవ సాక్ష్యం.ఇక ఇప్పుడు గిరిజన ఉత్పత్తులకు భద్రాచలం మార్కెట్ కానుంది. అదే భద్రగిరి మార్ట్. "నూతన ఆవిష్కరణల ఆఫీసర్" గా పేరొందిన భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్ మరో అద్భుత సృష్టి భద్రగిరి మార్ట్. గ్రామీణ జీవనోపాధికి సాధికారత కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఈ మార్ట్ నెలకొల్ప బడింది.గిరిజన స్వయం సహాయక బృందాల ఉత్పత్తులను ప్రోత్సహించటం, మార్కెటింగ్ చేయటం ఈ గిరి మార్ట్ ఏర్పాటు ప్రధాన ఉద్దేశం. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

### భద్రాచలంలో గిరి మార్ట్

భద్రాచలం పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో భద్రగిరి గిరిమార్ట్ ను ఏర్పాటు చేశారు. గతంలో గిరిజన బజారుగా ఉన్న భవనాన్ని అందచందంగా తీర్చిదిద్దారు. ఇందుకోసం ఐటీడీఏ నిధులను వెచ్చించింది. పట్టణాలకు మాత్రమే పరిమితమైన వివిధ రకాల మార్ట్ లు భద్రాచలంలో కూడా అందుబాటులోకి తీసుకురావాలని ఐటిడిఏ పిఓ బి. రాహుల్ ఐఏఎస్ భావించారు. నూతన వ్యవస్థల సృష్టికర్తగా పేరుందిన రాహుల్ ఐఏఎస్ భద్రగిరి మార్ట్ కు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం ఐటీడీఏ అధికారుల,ఉద్యోగుల సేవలను వినియోగించారు. గిరిజన మార్ట్ లో సకల సౌకర్యాలు కల్పించారు. అద్భుతంగా భవనాన్ని తీర్చిదిద్దారు. పట్టణ నడిబొడ్డున ఉన్న ఈ భద్రగిరి మార్ట్ స్థానికులకు ఎంతగానో ఉపకరించనుంది

### గిరిజన ఉత్పత్తుల మార్కెట్

భద్రాచలంలో భద్రగిరి మార్ట్ ఏర్పాటు అద్భుతమనే చెప్పాలి. అడవిలో దొరికేటువంటి ప్రయోజనకరమైన ఎన్నో రకాల అవసర వస్తువులు ఇక్కడ లభ్యం కానున్నాయి. గిరిజన ఉత్పత్తులు, స్వయం సహాయక బృందాల ఉత్పత్తులు, సాధారణ వస్తువులు, వెదురు వస్తువులు, అటవీ తేనే, అడవి పసుపు, పచ్చళ్ళు,స్నాక్స్, హస్తకళలు, హెర్బల్ సబ్బులు, కిరాణా వస్తువులు, చిరుధాన్యాలు, వ్యక్తిగత సంరక్షణ వస్తువులు ఇలా అనేక ప్రజా ఉపయోగకర వస్తువులు ఇక్కడ లభించనున్నాయి.ఈ వస్తువులకు సరసమైన ధరలను కేటాయించి వీటిని విక్రయించేలాగా చర్యలు చేపట్టారు. శ్రీరామనవమి రోజు నుంచి భద్రగిరి మార్ట్ స్థానికులకు అందుబాటులోకి రానుంది.

### రాహుల్ మరో నూతన ఆవిష్కరణ ఇది.

భద్రాచలంలో ఐటీడీఏ పీవో రాహుల్ గాంధీ అధికారం చేపట్టినప్పటి నుంచి గిరిజన అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ వస్తున్నారు.భద్రాచలంలో గిరిజన మ్యూజియం ఏర్పాటు ద్వారా గిరిజన సంస్కృతిని సజీవంగా కాపాడగలిగారు. ట్రైబల్ మ్యూజియం ఒక పిక్నిక్ స్పాట్ గా మారింది. రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది సంఖ్యలో యాత్రికులు ట్రైబల్ మ్యూజియాన్ని దర్శిస్తున్నారు. ఇది ఐటీడీఏకు ఎంతగానో గుర్తింపు తెచ్చింది. గిరిజనుల తమ ఇలవేల్పుల చరితను వెలికి తీసేందుకు రాహుల్ ప్రత్యేక బృందాలతో గిరిజనుల చరితను తెలిపే పుస్తకాలను వెలుగులోకి తీసుకొస్తున్నారు. తెలుగు భాష ఉన్నతికి ఆయన చేసిన కృషి అంతా ఇంతా కాదు. ఉద్దీపకం పుస్తకం ద్వారా గిరిజన బిడ్డల ఆంగ్ల విద్య ప్రోత్సాహానికి విశేషమైన కృషి చేశారు. ఇలా విద్యారంగానికి పెద్దపీట వేస్తూనే...మరోవైపు గిరిజనుల వ్యవసాయ ప్రగతికి కూడా చర్యలు చేపట్టారు.అంతేకాకుండా వారు పండించిన పంటలకు, అడవుల్లో దొరికే ఉత్పత్తులకు మార్కెట్ ప్రోత్సాహాన్ని అందించాలనే ఉద్దేశంతో భద్రగిరి మార్టును ఏర్పాటు చేసి మరో నూతన ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. ఈ పథకాన్ని సక్సెస్ చేయడం కోసం పిఓ రాహుల్ అహర్నిశల కష్టపడ్డారు. ఈ మార్ట్ ద్వారా ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశం కలగనుంది. భద్రాచలానికి వన్నె తెచ్చే విధంగా అనేక నూతన ప్రయత్నాలకు, సక్సెస్ కు వారధిగా నిలుస్తున్న ఐటీడీఏ పిఓ రాహుల్ ఐఏఎస్ ను తప్పకుండా అభినందించాల్సిందే.

# కంటి ఆపరేషన్ల బ్రోచర్ ను విడుదల చేసిన మంత్రి పొంగులేటి.

## నేత్ర వైద్య సహాయకులు సంజీవ రావును అభినందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

అక్షర కలం/ పినపాక...



మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గురువారం కంటి ఆపరేషన్ల బ్రోచర్ని విడుదల చేశారు. ఆప్తాల్మిక్ ఆఫీసర్ జి.సంజీవరావు సచివాలయం పొంగులేటి ఛాంబర్ నందు కంటి ఆపరేషన్ల బ్రోచర్ రిలీజ్ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఖమ్మం జిల్లా, కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి పారన్ సర్వీస్ డిప్యూటేషన్ పై మణుగూరు ఏరియా హాస్పిటల్ కి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారస్ తో వచ్చిన 1628 మందికి కంటి ఆపరేషన్లు భద్రాచలం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నేతృత్వంలో సికింద్రాబాద్ లోని పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య ఆరోగ్యశాఖ, డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సహకారంతో చేయించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎంఅండ్ హెచ్ఓ, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు సహకారంతో సంవత్సర కాలంలో 1628 కంటి ఆపరేషన్లు చేయించి రికార్డు సృష్టించడం తో నేత్ర వైద్య సహాయకులు గంజికుంట్ల సంజీవ రావు ను ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభినందించడం విశేషం..

# వరి,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

అక్షర కలం/ కారేపల్లి:

సిపిఎం ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కు వినతి పత్రం రైతులు పండించిన వరి మొక్కజొన్న పంటల అమ్మకానికి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని గురువారం సింగరేణి మండల తహసిల్దార్ కు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం పత్తి, మిర్చి దెబ్బతిని ప్రత్యామ్నాయ పంటగా వరి మొక్కజొన్న పంటలను రైతులు ఎంచుకొని విరివిగా వేశారని పండిన పంటకు అమ్మకానికి మధ్య దళారీల దోపిడికి గురి కాకుండా సరసమైన ధరలకు అమ్ముకోవడానికి మండల వ్యాప్తంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పంటకు గిట్టుబాటు ధర అందించాలని,వరితో పాటు మొక్కజొన్నకు కూడా బోనస్ను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో వరి, మొక్కజొన్న పంట వెయ్యరాదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్న మాటలు రైతులను ఆందోళన గురి చేస్తున్నాయని విమర్శించారు. పంటలు రైతు చేతికి వస్తున్న ప్రస్తుత తరుణంలో కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని లేనియెడల రైతులను కూడగట్టి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముండ్ల ఏకాంబరం,వజ్జా రామారావు,తలారి దేవ ప్రకాష్, పాసిని నాగేశ్వరరావు, ఈసం వెంకటేశ్వర్లు, అరేం రవి, భూక్య మల్సూర్ తదితరులు పాల్గొన్నారు



# పకడ్బందీగా మణుగూరు బార్ అసోసియేషన్ ఎన్నికలు..

## నూతన అధ్యక్ష ,కార్యదర్శులుగా గెలుపొందిన గురు కష్ణ, వీర మధుసూదన్.

అక్షర కలం/ పినపాక.





మణుగూరు బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం స్థానిక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో పకడ్బందీగా నిర్వహించినట్లు ఎన్నికల అధికారులు న్యాయవాది నగేష్ కుమార్, వీరంకి పద్మావతి ఒక ప్రకటన తెలిపారు. మొత్తం 54 మంది ఓటర్లు, ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధ్యక్ష పదవి కోసం న్యాయవాదులు చిత్రా రవికుమార్, గురు కృష్ణ, జాడి చొక్కా రావు లు పోటీ లో ఉన్నారు. అలాగే జాయింట్ సెక్రెటరీ పదవి కోసం దాసరి కవిత, మధుసూదన్ రావు పోటీ చేశారని తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యక్ష పదవి కోసం సావిత్రి, శైలజలు పోటీ పడ్డారని అన్నారు.ఈ సారి జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికలు ఎన్నడు కనివిని ఎరుగని రీతిలో జరిగాయని అన్నారు. అయితే ఈసారి కొత్తగా సభ్యులుగా చేరిన న్యాయవాది గడ్డం సుస్మిత తొలిసారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తానికి 54 శాతం పోలింగ్ జరిగినట్లు తెలిపారు. హట్టహాసంగా జరిగిన ఎన్నికలలో మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గురు కృష్ణ విజయం సాధించారు. అలాగే ఉపాధ్యక్షురాలుగా సావిత్రి విజయ సాధించారు. అదేవిధంగా బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా కామసాని వీర మధుసూదన్ విజయం సాధించడంతో ఎన్నికల కోలాహలం ముగిసింది. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గురు కృష్ణ మాట్లాడుతూ,న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలియజేస్తూ తనకు ఓటు వేసి గెలిపించిన సహచర న్యాయవాదులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# తిలక్ వర్మ ముంబై ఇండియన్స్ పెద్ద దిక్కు

## టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్

ఐపీఎల్ చరిత్రలో ఐదు టైటిల్స్ నెగ్గిన తొలి జట్టు ముంబై ఇండియన్స్ ). తొలి ఐదేళ్లలో ఒక్క టైటిల్ కూడా నెగ్గని ముంబై.. 2013లో తొలిసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఆ తర్వాత 2015, 2017, 2019, 2020లలో మరో నాలుగు టైటిల్స్ నెగ్గింది. ఈ ఐదు టైటిల్స్ కూడా రోహిత్ శర్మ కెప్టెన్సీలోనే రావడం విశేషం. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ సమీపిస్తున్న తరుణంలో జట్ల బలాబలాలు, ఆటగాళ్ల ప్రదర్శనపై విశ్లేషణలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ముంబై ఇండియన్స్ జట్టు గురించి చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ముంబై జట్టులో రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ వంటి దిగ్గజ బ్యాటర్లు ఉన్నప్పటికీ, రాబోయే సీజన్‌లో ఆ జట్టుకు అత్యుత్తమ బ్యాటర్‌గా మరో ప్లేయర్‌ను ఎంపిక చేశాడు. తన యూట్యూబ్ ఛానెల్‌లో ఐపీఎల్ 2026 అంచనాల గురించి మాట్లాడుతూ అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముంబై ఇండియన్స్ జట్టులో ఎంతోమంది మ్యాచ్ విన్నర్లు ఉన్నారని, కానీ తిలక్ వర్మ ఒక 'కంప్లీట్ ప్యాకేజీ' అని ఆయన కొనియాడారు. "చాలామంది రోహిత్ శర్మ విధ్వంసం గురించి లేదా సూర్యకుమార్ యాదవ్ 360 డిగ్రీల ఆట గురించి మాట్లాడుకుంటారు. కానీ నా దృష్టిలో ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ తరఫున అత్యధిక పరుగులు చేసే ఆటగాడిగా, అత్యంత ప్రభావవంతమైన బ్యాటర్‌గా తిలక్ వర్మ నిలుస్తాడు" అని అశ్విన్ పేర్కొన్నారు. తిలక్ వర్మ గత కొన్ని సీజన్ల నుండి ముంబై ఇండియన్స్ జట్టులో కీలక సభ్యుడిగా ఎదిగారు. ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఆడుతూ జట్టును ఆదుకోవడంలో తిలక్ చూపించే పరిణతి అద్భుతమని అశ్విన్ విశ్లేషించారు. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై జట్టులో మిడిల్ ఆర్డర్‌కు తిలక్ వర్మ వెన్నెముకగా మారాడని, అతడి బ్యాటింగ్ శైలి జట్టుకు అవసరమైన సమతుల్యతను ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ అద్భుతమైన ఆటగాళ్లు అనడంలో సందేహం లేదని, అయితే తిలక్ వర్మ ఇన్నింగ్స్‌ను నిర్మించే తీరు, అవసరమైనప్పుడు గేర్ మార్చి భారీ షాట్లు ఆడే సామర్థ్యం అతడిని ప్రత్యేకంగా నిలబెడతాయని అశ్విన్ వివరించారు. ముఖ్యంగా స్పిన్నర్లను ఎదుర్కోవడంలో తిలక్ వర్మకు ఉన్న పట్టు, మైదానం నలుమూలలా బంతిని తరలించే టెక్నిక్ అతడికి అదనపు బలాన్ని ఇస్తాయని పేర్కొన్నారు.



# దక్షిణాఫ్రికాపర్యటనకు టీమిండియా మహిళా జట్టు ప్రకటన

త్వరలో దక్షిణాఫ్రికాలో భారత మహిళల జట్టు పర్యటించనుంది. ఈ పర్యటనలో ఆతిథ్య దక్షిణాఫ్రికాతో భారత మహిళలు 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనున్నారు. ఏప్రిల్ 17న ఈ సిరీస్ ప్రారంభం కానుంది. కాగా.. ఈ సిరీస్‌లో పాల్గొనే భారత మహిళా జట్టును బీసీసీఐ ప్రకటించింది. ఇక 15 మంది సభ్యులు గల బృందానికి హర్మన్ ప్రీత్ కౌర్ నాయకత్వం వహించనుంది. వైస్ కెప్టెన్‌గా స్మృతి మంధాన వ్యవహరించనుంది. ఆల్‌రౌండర్ అనుష్క శర్మకు తొలిసారి జాతీయ జట్టులో చోటు దక్కింది. అలాగే కాష్వీ గౌతమ్ టీ20 అరంగ్రేటానికి సిద్ధమైంది. ఇటీవల ఆసీస్‌తో సిరీస్‌కు ఎంపికైన వైష్ణవి శర్మ, స్నేహ్ రాణా, జి.కమలినీ, అమన్‌జోత్ కౌర్‌లకు దక్షిణాఫ్రికాతో సిరీస్‌కు చోటు దక్కలేదు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక



## సినిమా

CINEMA



## శ్రీలీల ట్రాక్ చూసేందుకు

# మహిళల ఆసక్తి

### ఉస్తాద్ భగస్ సింగ్‌పై హరీష్ శంకర్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా దర్శకుడు హరీశ్ శంకర్ తెరకెక్కించిన చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. తాజాగా దీని ప్రచారంలో భాగంగా హరీశ్ శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినిమాకు వస్తున్న స్పందనపై ఆయన మాట్లాడుతూ.. సెకండ్ హాఫ్‌లో వచ్చే శ్రీలీల ఎపిసోడ్ మహిళా ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోందని తెలిపారు. 'నిజం చెప్పాలంటే.. రెండో భాగంలో శ్రీలీల ట్రాక్ చూడటం కోసమే మహిళలు భారీగా థియేటర్లకు వస్తున్నారు. పవన్ కల్యాణ్‌ను రెండు గంటల పాటు అభిమానులు వారు కోరుకున్నవిధంగా చూసుకోదగ్గ చిత్రమిది. కుటుంబ ప్రేక్షకులందరూ కలిసి ఆస్వాదించేలా ఉంది. నేను ఈ చిత్రం విషయంలో చాలా సంతోషంగా ఉన్నాను' అని అన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ మూవీలో పవన్‌కు జోడీగా శ్రీలీల, రాశీఖన్నా నటించగా.. పార్తీబన్ విలన్ పాత్రలో కనిపించారు.





## దురంధర్-2 కు రజనీకాంత్ ప్రశంసలు

తాజా బ్లాక్‌బస్టర్ 'ధురంధర్ 2'పై సూపర్‌స్టార్ రజనీకాంత్ ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సృష్టిస్తోన్న ప్రభంజనాన్ని చూసి.. ఆదిత్య ధర్ పనితీరును మెచ్చుకుంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆదిత్యను 'బాక్సాఫీస్ కా బాప్' అని ప్రశంసించడమే కాకుండా సినిమా అద్భుతంగా ఉందని రజనీకాంత్ కొనియాడారు. ఈ సందర్భంగా హీరో రణవీర్ సింగ్, చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. ప్రతి భారతీయుడు చూడాల్సిన సినిమా అని అన్నారు. రజనీకాంత్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తలైవా పోస్ట్‌కు ఆదిత్య ధర్ ఎమోషనల్ రిప్లై పెట్టారు. 'మేమందరం వినోదం అనే పదానికి మీ ఒక్కరినే బెంచ్‌మార్క్‌గా చూస్తూ పెరిగాము. దశాబ్దాలుగా మమ్మల్ని విజిల్స్ వేయించేలా, నవ్వించేలా, భావోద్వేగానికి గురయ్యేలా.. మీరు వినోదానికి అసలైన అర్థం చెప్పారు. ఇప్పటికీ అదే స్టైల్.. అదే గ్రేస్‌తో మీరు చేస్తున్న మ్యాజిక్ అద్భుతం.------

# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన మోహన్‌లాల్

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ తన వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా తన పేరు, గొంతు, ఫోటోలు, సంతకం లేదా తన నటనకు సంబంధించిన ప్రత్యేకమైన హావభావాలను వాణిజ్య ప్రయోజనాల కోసం ఏ ఒక్కరూ వాడుకోకుండా చూడాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. ముఖ్యంగా ప్రస్తుత కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించి తన రూపాన్ని మార్చడం , తన గొంతును అనుకరిస్తూ తప్పుడు ప్రకటనలు చేయడం వంటివి తన గౌరవానికి భంగం కలిగిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిజిటల్ ఎ÷-లాట్‌ఫారమ్‌లు, అనామక వ్యక్తులు తన 'మోహన్ లాల్' అనే బ్రాండ్‌ను అక్రమంగా వాడుకోకుండా వెంటనే స్టే ఇవ్వాలని ఆయన న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అయితే జస్టిస్ జ్యోతి సింగ్ నేతృత్వంలోని బెంచ్ ఈ పిటిషన్‌ను విచారించనుంది. గతంలో బాలీవుడ్ దిగ్గజాలు అమితాబ్ బచ్చన్, అనిల్ కపూర్, సోనాక్షి సిన్హాతో పాటు టాలీవుడ్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ కూడా తమ ఇమేజ్ దుర్వినియోగం కాకుండా ఇదే తరహాలో ఢిల్లీ హైకోర్టు నుండి రక్షణ పొందిన విషయం తెలిసిందే. కోర్టు గనుక మోహన్ లాల్‌కు అనుకూలంగా తీర్పునిస్తే, ఆయన అనుమతి లేకుండా ఆయన బొమ్మలతో టీ-షర్టులు అమ్మడం, మీమ్స్‌లో వాణిజ్య ప్రకటనలు జోడించడం లేదా ఆయన గొంతుతో ఎఐ వీడియోలు సృష్టించడం వంటివి చట్టరీత్యా నేరాలుగా పరిగణించబడతాయి. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'దృశ్యం 3' సినిమా కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

అక్షరకలం యాదగిరిగుట్ట





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గురువారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట, బొమ్మలరామారం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రజల చెంతకు వెళ్తూ, అభివృద్ధి పనులను ప్రారంభిస్తూ ఆయన రోజంతా బిజీగా గడిపారు.

### సైదాపూర్‌లో అభివృద్ధి పనులు మరియు జలకళ

తొలుత యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుని నివాసానికి స్వయంగా వెళ్లిన ఎమ్మెల్యే, వారికి శుభాకాంక్షలు తెలిపారు. పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గ్రామంలో కొత్తగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. భారీ వర్షాలకు సైదాపూర్ చెరువు నిండి అలుగు పారుతుండటంతో, ఎమ్మెల్యే జలవనరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిండుకుండలా మారిన చెరువును చూసి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బొమ్మలరామారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే పర్యటించారు. మండల కేంద్రంలోని ప్రసిద్ధ గట్టు మైసమ్మ తల్లి ఆలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడ కూడా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుని ఇంటికి వెళ్లి, వారితో ముచ్చటించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ విభాగాల అధికారులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ వర్సిటీలో "నీటి సెగ"

ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థుల భారీ ఆందోళన

పరిపాలన వైఫల్యమే కారణం అంటూ ఆరోపణ





అక్షరకలం నల్గొండ

జిల్లాలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం లో నీటి కష్టాలు ముదిరాయి. హాస్టళ్లలో నెలకొన్న తీవ్రమైన నీటి సంక్షోభాన్ని నిరసిస్తూ బుధవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) ఆధ్వర్యంలో విద్యార్థులు హాస్టల్ ప్రాంగణంలో భారీ ఆందోళన చేపట్టారు. అధికారుల తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ యూనివర్సిటీ అధ్యక్షుడు హనుమాన్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అధికారుల నిర్లక్ష్యంపై నిప్పులు చెరిగారు. గత నెల రోజులుగా హాస్టళ్లలో నీటి సరఫరా నిలిచిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం స్నానం చేయడానికి కూడా నీళ్లు లేకపోవడం యూనివర్సిటీ పరిపాలన వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. సమస్యపై పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరం అన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పిస్తున్నా, అవి ఏమాత్రం సరిపోక విద్యార్థులు బయట స్నానాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది.

### నిర్మాణాలకే నీరా...

యూనివర్సిటీలో జరుగుతున్న కొత్త భవన నిర్మాణాల కోసమే నీటిని మళ్లించడం వల్ల ఈ సంక్షోభం తలెత్తిందని ఏబీవీపీ నేతలు ఆరోపించారు. విద్యార్థుల ప్రాథమిక అవసరాలను పక్కనపెట్టి, కాంట్రాక్టర్లకు కొమ్ముకాయడం అన్యాయమని వారు మండిపడ్డారు. చదువుకోవాల్సిన విద్యార్థులు నీటి కోసం రోడ్లపైకి రావడం సిగ్గుచేటు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలి. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పలువురు ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

# 28న జాతీయ లోక్ అదాలత్

అక్షరకలం నల్గొండ

రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు పెండింగ్, ప్రీ లిటిగేషన్ కేసుల పరిష్కారం నిమిత్తమై ఈనెల 28 న నల్గొండ జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న న్యాయ సేవాసదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పూర్తి అదనపు బాధ్యతల సెక్రటరీ పి. పురుషోత్తం రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా లోని కక్షిదారులు ఈ జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా దాసిరెడ్డి గూడెంలో సాంబశివుని వర్ధంతి వేడుకలు

యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెం గ్రామంలో మావోయిస్టు పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, బిఆర్ఎస్ పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు కునపురి అయిలయ్య అలియాస్ సాంబశివుని15వ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివని స్మారక స్థూపం వద్ద కునపురి కుటుంబ సభ్యులు, అభిమానుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కునపురి కవిత రాములు, కునపురి స్వర్ణలత, వలిగొండ మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ , గ్రామ సర్పంచ్ మంజుల, నాయకులు సంజీవ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, దామోదర్ రెడ్డి, శ్రీ కృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేష్ యాదవ్, ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్ యాదవ్, ఏమ్మె లింగస్వామి, నల్లమాస దానయ్య గౌడ్, భూషాబోయిన సిద్ధులు యాదవ్, శ్రీరాం శరత్ యాదవ్, సాంబశివుని అభిమానులు పాల్గొన్నారు.



# అక్షర 'నిజాం'.. గురుకుల పోరులో విద్యార్థుల ప్రభంజనం.!

## పది మంది రాస్తే.. తొమ్మిది మందికి సీట్లు

## మారుమూల పల్లెలో విద్యా కుసుమాల వికసం

## విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించిన సర్పంచ్ శశికళ శేఖర్

అక్షరకలం దేవరకొండ

అది మండలంలోనే రెండో అతిచిన్న గ్రామ పంచాయతీ.. మారుమూల ప్రాంతం.. కానీ అక్కడి విద్యార్థుల సంకల్పం మాత్రం హిమాలయమంత పెరిగింది. టిజి సెట్-2026 గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో డిండి మండలం నిజాం నగర్ గ్రామ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీస్) విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రికార్డు సృష్టించారు.

### 90 శాతం ఉత్తీర్ణతతో రికార్డు---

మంగళవారం విడుదలైన ఫలితాల్లో ఈ పాఠశాల నుండి పరీక్ష రాసిన 10 మంది విద్యార్థుల్లో ఏకంగా 9 మంది వివిధ గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఈ ఫలితాలే నిదర్శనమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరేందర్, ఉపాధ్యాయుడు రవి హర్షం వ్యక్తం చేశారు.

### గామానికి గర్వకారణం

చిన్న గ్రామమైనప్పటికీ, పట్టణ విద్యార్థులకు దీటుగా తమ పిల్లలు రాణించడంపై గ్రామ సర్పంచ్ వింజమూరి శశికళ శేఖర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. మారుమూల గ్రామం నుండి ఇంతమంది విద్యార్థులు గురుకులాలకు ఎంపిక కావడం గర్వకారణం. ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల వల్లే ఇది సాధ్యమైందని ఆమె కొనియాడారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఈ విజయంతో పండుగ చేసుకుంటున్నారు. గురుకులాల్లో సీట్లు సాధించిన వారిలో ఇ.మేఘన (డిండి), ఇ.ప్రియదర్శిని (డిండి), బి.ఇన్షిత (డిండి), బి.ప్రవళిక (డిండి), బి.హేమశ్రీ (మల్లేపల్లి), ఇ.అశ్వంత్ (కొమ్మేపల్లి), కె.చరణ్ (కొమ్మేపల్లి), ఎం.సాత్విక్ (అనుముల), ఎం.దినేష్ (రాజపేట) ఉన్నారు.



### మా విద్యార్థుల ప్రతిభ గర్వకారణం...

### (అమరేందర్, హెచ్.ఎం)

మా పాఠశాల విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షల్లో ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధించడం చాలా గర్వంగా ఉంది. 10 మంది పరీక్ష రాస్తే 9 మంది విద్యార్థులు వివిధ గురుకులాలకు ఎంపిక కావడం సామాన్య విషయం కాదు. మారుమూల గ్రామం అయినప్పటికీ, విద్యార్థుల్లో ఉన్న పట్టుదల, మా ఉపాధ్యాయ బృందం అందించిన ప్రత్యేక శిక్షణ ఈ విజయానికి కారణం. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందుతుందని మా విద్యార్థులు నిరూపించారు. సీట్లు సాధించిన ప్రతి విద్యార్థికి నా అభినందనలు.

### గామ ప్రతిష్టను పెంచిన విద్యార్థులు ( శశికళ శేఖర్ సర్పంచ్ )

నిజాం నగర్ గ్రామ పంచాయతీ మండలంలోనే రెండో అతిచిన్న గ్రామం. కానీ ఈరోజు మా ఊరి పేరు జిల్లా స్థాయిలో వినిపించేలా చేసిన మా విద్యార్థులకు నా ధన్యవాదాలు. ఒకే పాఠశాల నుండి 9 మంది విద్యార్థులు గురుకులాల్లో సీట్లు సాధించడం మా గ్రామానికి దక్కిన గౌరవం. విద్యార్థులను తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయులు అమరేందర్ కి , ఉపాధ్యాయుడు రవి కి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. మా గ్రామంలోని విద్యార్థులందరికీ ఈ విజయం ఒక పెద్ద స్ఫూర్తినిస్తుంది.

# శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయ స్వామి ప్రతిమలకు ప్రత్యేక పూజలు

అక్షర కలం బీబీనగర్

బీబీనగర్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త దాచేపల్లి సరోజ సోమయ్య గుప్త కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నూతన శ్రీ సీత రామ, లక్ష్మణ సహిత శ్రీ అంజనేయ స్వామి విగ్రహాలకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ పంచముఖి అంజనేయ స్వామీ దేవాలయమలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవానికి ప్రతిమలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ గోలి నరేందర్ రెడ్డి ,కాసుల అంజనేయులు , ఉపసర్పంచ్ గోలి నరసింహ రెడ్డి , కాసుల సత్యనారయణ గౌడ్ , సుంకరి లింగ రెడ్డి , నారగోని మహేష్ , కాసుల సత్యనారాయణ గౌడ్ , వార్డు సభ్యులు నెల్లుట్ల శ్రీశైలం , రొడ్డ శ్రీను , సోమ ముత్యాలు , పింగల్ అన్న సేవాదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్ , డాక్టర్ రవీందర్ , గోపాల్ ,బండ్ల ప్రసాద్ ,గుదె శ్రీశైలం, మంచాల నరహరి , రమేశ్ , బాబు యాదవ్ , వన్నాల రమేష్ ,రాగీర్ శ్యామ్ ,ఆవుల శ్రీనివాస్ ,ఆవుల జగన్, సోమ శ్రీనివాస్ రెడ్డి ,వేముల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# విధుల పట్ల నిర్లక్ష్యం

## నెరెడుగొమ్ము ఎంపీఓకు షోకాజ్ నోటీసు

**అక్షరకలం నల్గొండ**


GOVERNMENT OF TELANGANA

SHOW CAUSE NOTICE

ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ, విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు నెరెడుగొమ్ము మండల పరిషత్ అధికారి (ఎంపీఓ ) సి.హెచ్. సుదర్శన్‌కు నల్గొండ జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ ) షోకాజ్ నోటీసులు జారీ చేశారు.వివరాల్లోకి వెళ్తే ఇటీవల జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి నెరెడుగొమ్ము, చందంపేట మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా నెరెడుగొమ్ము మండల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణ అత్యంత అస్తవ్యస్తంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్య పనులపై సరైన పర్యవేక్షణ చేయకపోవడం, వారిని ఎంపీఓ సమన్వయం చేయడంలో విఫలం కావడంపై జిల్లా యంత్రాంగం ఆగ్రహం వ్యక్తం చేసింది.మార్చి 6 నుండి మార్చి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌ను ఎంపీఓ పట్టించుకోలేదని నోటీసులో పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ చట్టం-2018 సెక్షన్ 43 ప్రకారం.. గ్రామాల్లో వీధులు, బహిరంగ ప్రదేశాలు, పాఠశాలలు, మురికి కాలువలను ప్రతిరోజూ శుభ్రం చేయించే బాధ్యతను పర్యవేక్షించడంలో ఎంపీఓ విఫలమయ్యారని స్పష్టం చేశారు. తన విధి నిర్వహణలో ప్రదర్శించిన నిర్లక్ష్యానికి గాను 3 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఎంపీఓను ఆదేశించారు. గడువులోగా సరైన సమాధానం ఇవ్వని పక్షంలో, సీసీఏ నిబంధనల ప్రకారం కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని డీపీఓ హెచ్చరించారు.జిల్లా ఉన్నతాధికారుల తనిఖీలతో ఒక్కసారిగా మండల స్థాయి అధికారుల్లో కలకలం మొదలైంది.

# ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు: మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**అక్షరకలం దేవరకొండ**



దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలు చేసిన సీతారాముల పవిత్ర బంధం రాబోయే తరాలకు ఆదర్శనీయమని ఆయన పేర్కొన్నారు.ప్రతి ఏటా వైభవోపేతంగా జరిగే సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ సీతారామచంద్రమూర్తిని ప్రార్థిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# ఒక్క ఎకరానికే రైతు భరోసా పరిమితం చేయడం దారుణం: బొడ్డు గోపాల్ గౌడ్

**అక్షరకలం దేవరకొండ**



కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై దేవరకొండ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్ని ఎకరాలు ఉన్నా కేవలం ఒక ఎకరానికే రైతు భరోసా సాయం అందిస్తామని ప్రభుత్వం నిర్ణయించడం రైతులను దగా చేయడమేనని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ప్రతి పట్టాదారు పాస్ బుక్ ఉన్న రైతుకు, వారు సాగు చేస్తున్న భూమి మొత్తానికి 'రైతు బంధు' సాయాన్ని నేరుగా ఖాతాల్లో జమ చేశారని గుర్తు చేశారు. ఆనాడు రైతులకు పెట్టుబడి సాయం అందించి వెన్నుదన్నుగా నిలిచిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదని అన్నారు. రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు.ఐదు, పది ఎకరాలు ఉన్న రైతులు కూడా కేవలం ఒక ఎకరానికే సాయం పొందడం వల్ల వ్యవసాయం భారంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం అర్హులైన ప్రతి రైతుకు, వారికున్న పూర్తి భూమికి సాగు సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.రైతుల పొట్ట కొట్టే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బొడ్డు గోపాల్ గౌడ్ హెచ్చరించారు.

# డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు కీలకం : వైరా ఏసీపీ సారంగపాణి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా
రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ మూడోవ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా.. వైరా ఏసీపీ పర్యవేక్షణలో తల్లాడ హైవే లో వెళు
_న్న భారీ వాహనాల డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ సహకారంతో తల్లాడ పోలీస్ స్టేషన్లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో, లారీ, ట్రాక్టర్, కారు డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ శిబిరం ద్వారా 110 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు.

# చదువుతోనే వికాసం... అభివృద్ధి మా లక్ష్యం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### కనగల్‌లో 6 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి భూమి పూజ

### వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇంటర్ విద్యార్థులకు ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజనం

### మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకుల నిర్వహణ

### నియోజకవర్గంలో వందల కోట్లతో బీటీ రోడ్లు, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల మంజూరు

### 20 కోట్లతో న్యాక్ బిల్డింగ్... 80 కోట్లతో ఏటీసీ కేంద్రం ద్వారా శిక్షణ

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**





నల్గొండ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నంబర్ వన్ గా తీర్చిదిద్దుతానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో 6 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ



పనులకు భూమి పూజ చేశారు. అంతేకాక కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చదువు ద్వారానే కుటుంబాలు బాగుపడతాయని ,అభివృద్ధి సాధ్యమని, అందువల్ల ప్రతి ఒక్కరు తప్పకుండా పిల్లలను చదివించాలని కోరారు. తమ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో అన్ని ఆధునిక సౌకర్యాలతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని చెప్పారు. కనగల్ లో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల మాదిరిగానే ఇంటర్ విద్యార్థులకు కూడా వచ్చే విద్యా సంవత్సరం నుండి ఉదయం అల్పాహారంతో పాటు, మధ్యాహ్న భోజనం అందించనుందని, అందువల్ల తప్పనిసరిగా పిల్లలను కళాశాలకు పంపించాలని ఆయన కోరారు. నల్గొండ జిల్లా కేంద్రంలో 150 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాలను నిర్మించామని, అలాగే నర్సింగ్ కళాశాల నిర్మాణం డిసెంబర్ లోపు పూర్తి చేస్తామని, చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో భాగంగా 20 కోట్ల రూపాయలతో న్యాక్ బిల్డింగ్ నిర్మించి మొదటి అంతస్తు పూర్తి చేశామని, అక్కడ మహిళలకు కూడా శిక్షణ ఇస్తున్నామని, సెట్విన్ ద్వారా 2500 మంది మహిళలకు వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలు ఇస్తున్నామని, అంతేకాక 80 కోట్ల రూపాయల వ్యయంతో ఏటీసీ కేంద్రాన్ని నిర్మించడం జరిగిందని, వీటన్నిటి ద్వారా చదువుకున్న యువత స్వయం ఉపాధి పొందవచ్చని మంత్రి తెలిపారు.తమ సొంత నిధులతో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా నల్గొండలో జూనియర్ కళాశాల కట్టించడం జరిగిందని, అంతేకాక బొట్టు గూడా ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ తరహాలో నిర్మించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. స్వయం సహాయక మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రుణాల మంజూరు తో పాటు, నల్గొండ ఎస్ఎల్బీసీ సమీపంలో 5 కోట్ల రూపాయల వ్యయంతో పెట్రోల్ పంపు నిర్మిస్తున్నదని, అక్కడే సూపర్ మార్కెట్, రెస్టారెంట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాక అన్ని నియోజకవర్గాలలో ఇలాంటి పెట్రోల్ పంపులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మహిళలు స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేరాలని కోరారు. మహిళలు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆదాయం పొందవచ్చు అని తెలిపారు. రహదారుల అభివృద్ధిలో భాగంగా నల్గొండ నుండి దర్వేశిపురం వరకు 50 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు నిర్మాణం మంజూరు చేయడం జరిగిందని, ధర్వేశిపురం నుండి గుర్రంపోడు మీదుగా 180 కోట్ల రూపాయలతో చేపట్టే రోడ్డుకు టెండర్లు పూర్తయ్యాయని, వారం రోజుల్లో పనులు మొదలు పెడతామన్నారు. కనగల్ చివరస్తా నుండి అసంపూర్తిగా ఉన్న రహదారిని సరి చేసేందుకు 8 కోట్ల రూపాయలను మంజూరు చేసామని, శుక్రవారం నుండి పనులు ప్రారంభమవుతున్నాయని, అలాగే రేగట్ట వరకు 60 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం, పగిడిమర్రి మీదుగా మరో రోడ్డు ముశ్రంపల్లి వరకు 100 కోట్ల రూపాయలతో రోడ్డును మంజూరు చేసినట్లు వెల్లడించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని, మూడు కోట్ల 15 లక్షల మందికి సంవత్సరానికి సన్నబియ్యం అందిస్తున్నామని, 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని చెప్పారు. కనగల్ మండల అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని, 8 కోట్ల రూపాయలతో పునుగోడు లిఫ్ట్ ఇరిగేషన్, కాంచనపల్లి, రేగట్ట లిఫ్ట్ ఇరిగేషన్లు చేపట్టడం జరిగిందని మొత్తం 50 కోట్ల రూపాయలతో మూడు లిఫ్ట్ ఇరిగేషన్లు ఏర్పాటు చేస్తున్నామని ,కనగల్ నల్గొండ మధ్య పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, కోటి 20 లక్షల రూపాయలతో కనగల్ మండల కేంద్రంలో గోడౌన్ ఏర్పాటు చేస్తున్నామని, మరో 16 కోట్లతో షెడ్ నిర్మిస్తున్నామని, ఏప్రిల్ మొదటి వారంలో కనగల్ లో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి కనగల్ అభివృద్ధికి అవసరమైన చర్యలపై సమీక్షిస్తామని మంత్రి తెలిపారు. అంతకుముందు మంత్రి ధర్వేశిపురం లో రేణుక ఎల్లమ్మ తల్లి దర్శనం చేసుకోవడమే కాక ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ధర్వేశిపురం ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ మండల కేంద్రంలో 6 కోట్ల రూపాయలతో జూనియర్ కళాశాల నిర్మించడం సంతోషకరమని, తమ ప్రభుత్వం వచ్చాక రేషన్ కార్డులతో పాటు, సన్న బియ్యం తో పాటు, ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ కనగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టుపక్కల ప్రాంతాల గ్రామీణ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, ప్రస్తుతం 62 మంది ఉన్న ఈ జూనియర్ కళాశాల స్టైంత్ కళాశాల భవన నిర్మాణం తర్వాత తప్పనిసరిగా పెరుగుతుందన్నారు. మండలంలో ట్రాక్టర్లు, ఆర్ సి సి భవనాలు ఉండి ఇందిరమ్మ ఇండ్ల కు దరఖాస్తు చేసుకున్న వారి జాబితాను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎమ్ డి కి సమర్పించడం జరిగిందని, అక్కడి నుండి ఆదేశాలు వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ తో పాటు, లంచ్ కూడా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. మే చివరి నాటికి నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్ బీసీ కాలనీ వద్ద చేపట్టిన మహిళ పెట్రోల్ పంపు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని, దీనివల్ల ఎస్ హెచ్ జి మహిళలకు ఉపాధి దొరుకుతుందన్నారు. జిల్లాలో రెండు కోట్ల 91 లక్షల రూపాయలతో పాఠశాల పనులు చేపట్టేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు మంజూరు చేయడం జరిగిందని, ఇవన్నీ చురుకుగా కొనసాగుతున్నాయని, కనగల్ మండల కేంద్రంలో సోలార్ ప్యానల్ ఏర్పాటు కు పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగిందని, మొత్తం 260 ఇళ్లలో సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసేందుకు నిర్దేశించగా, ఇప్పటివరకు 120 ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు మాట్లాడారు. స్థానిక సర్పంచ్ ,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

# సాదాబైనమా, భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి.... జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట అక్షరకలం**



జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాదా బైనామ, భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని విసీ హాల్ నందు జిల్లాలోని ఆర్డీవోలు, తహసిల్దార్ లతో పెండింగ్ సాదాబైనమా, భూభారతి, భూ సమస్యలపై వేబేక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలుదారు, అమ్మకందారు ఇద్దరి నుంచి అఫిడవిట్ తీసుకోవాలన్న నిబంధనతో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కొనుగోలుదారు నుంచి మాత్రమే అఫిడవిట్ తీసుకునేలా జీవో 76ను జారీ చేసినట్లు తెలిపినారు.సాదా బైనామా ద్వారా భూములు అమ్ముకునే సమయంలో అమ్మే వ్యక్తి రికార్డు నందు నమోదు కలిగి ఉండాలని, అదే విదంగా పట్టా భూములను మాత్రమే ప్రాసెస్ చేయాలని సూచించారు. వీటితో పాటు భూమి మీద పొజిషన్ తో పాటు, 5ఎకరాల లోపు భూములు కలిగివున్న వారికీ మాత్రమే పరిష్కరించాలన్నారు. నోటీస్ జారీ చేసి 30 రోజులు పూర్తి అయిన వాటిని పరిష్కరించాలని, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి పంచనామా చేయాలని తెలిపారు. చాలన్ కట్టే ముందు ఒకటికి రెండు సార్లు తనిఖీ చేసి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు సరిచేసుకోవాలని ఆదేశించారు. సాదా బైనమా దరఖాస్తులకు పరిష్కారం తొందరగా పూర్తి చేసి అర్హులైన వారికి 13 (దీ) పట్టాలను జారీ చేయాలని తెలిపారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను 15 రోజుల్లో పరిష్కారం చూపాలని, అలాగే కోర్టు కేసులు, హైకోర్టులో నమోదైన కేసులకు విధిగా జవాబు ఇవ్వాలన్నారు. అదే విదంగా స్లాట్స్ బుకింగ్ క్యాన్సిల్ చేసుకున్న వారికి రీ పేమెంట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టలని సంబంధిత తహశీల్దార్లను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ కింద ఎలక్షన్ మ్యాపింగ్ ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఫారం - 6,7,8 పెండింగ్ లేకుండా చూడాలని, అదే విదంగా మరణించిన ఓటర్లును జాబితా నుండి తొలగించాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి సుదర్శన్ రెడ్డి, సూపర్డెంట్లు సాయిగౌడ్, శ్రీలత, సంతోష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# కాలువలో ఉన్న పైపులైను తొలగించే ప్రతిపాదన విరమించుకోవాలి

## --ప్రజలకు అనుకూలంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని బస్వాపురం ప్రాజెక్టు కాల్వపై రైతులు, వృత్తిదారులు, గ్రామీణ వ్యవసాయ కూలీలు కాలువ దాటడానికి బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని సి పీ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. గురువారం కాలువ వద్ద రైతులు, కూలీలు, గ్రామ ప్రజలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, కూలీలు నడిచే దారిలో ఉన్న పైపులను తొలగించాలన్న ప్రతిపాదనను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, అధికారులు విరమించు కోవాలని ఆయన అన్నారు.బ్రిడ్జి నిర్మాణం చేయకుండా పైపులను తొలగిస్తే గ్రామ ప్రజలందరం కలిసి కాలువను పూడ్చడానికి కూడా వెనకాకాడబోమని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, గ్రామ సర్పంచ్ రాంపల్లి కృష్ణ, మాజీ సర్పంచ్ మాకొల్ల సత్యం, ఉప సర్పంచ్ అందె మల్లేశం, వార్డు మెంబర్లు జక్కుల మల్లేశం, కొండమడుగు అశోక్, గజ్జి కవితా కుమార్, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండా అశోక్, సిపిఎం శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకులు, రైతులు, వ్యవసాయ కార్మికులు గోదాల వెంకటరెడ్డి, శెట్టి ఐలయ్య, కొండ పాండు, ఎంకర్ల పాండు, వీరేశం, రాజు, నరేష్, కొండమడుగు పోశయ్య, జహంగీర్, ఎడ్ల కిష్టయ్య, ఏశమైన నరసమ్మ, కూకుట్ల మల్లమ్మ, ఎడ్ల సరూప, కర్రే లక్ష్మి, కొండ మహేశ్వరి, నవ్య, రాగుల లక్ష్మి, పసుల కావ్య, ఏశమైన మంజుల తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల గొంతుక బొమ్మగోని ధర్మబిక్షం

## చిట్యాల గౌడ సంఘం ఆధ్వర్యంలో నివాళులు



**అక్షర కలం ; చిట్యాల**

చిట్యాల: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, నల్లగొండ మాజీ ఎంపీ, కల్లుగీత కార్మిక సంఘం వ్యవస్థాపక కార్యదర్శి కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ 15వ వర్ధంతి గురువారం చిట్యాలలో ఘనంగా జరిగింది. చిట్యాల గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కంఠమహేశ్వర స్వామి దేవాలయ కమ్యూనిటీ హాల్ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా గౌడ సంక్షేమ సంఘ నాయకులు మాట్లాడుతూ ధర్మభిక్షం గౌడ్ తన జీవితాంతం గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడారని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మారగోని రమేష్ గౌడ్, కోశాధికారి రేకులగడ్డ నరసింహ, పుల్లెంల కోటయ్య, దేశగోని బాలరాజు, ఉపాధ్యక్షులు పంతంగి వెంకన్న గౌడ్, కాసుల సత్యనారాయణ గౌడ్, మేకల సురేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు కొంపెల్లి శ్రీనివాస్, పంతంగి కరుణాకర్, కాసుల శంకరయ్య, బొడ్డు శంకర్, కళ్లెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వాహనాలు నడపడం అతి ప్రమాదం --ఎస్సై క్రాంతి కుమార్

**అక్షరకలం తుంగతుర్తి**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రక్షణ అంశాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం దీనిలో భాగంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం నిర్వహిస్తున్నామని తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. గురువారం తుంగతుర్తి మెయిన్ రోడ్ లో పోలీస్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన కల్పించారు.. మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని, నేరమని తెలిపారు. డిఫెన్స్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు తగ్గించవచ్చని అన్నారు. ప్రయాణ సమయంలో వాహనాలు నడిపేవారు రోడ్డుపై పరిస్థితిని అంచనా వేసి ముందుకు సాగాలని తెలిపారు. నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపిన మధ్యమధ్యలో



వాహనాలు నడిపిన జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం మత్తు వల్ల ఎదుటివారి కూడా ప్రాణాపాయస్థితి ఏర్పడుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని పోలీసు సూచనలను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# యాదాద్రిలో "ఇంధన" కష్టాలు

## సామాన్యుడిపై ధరల భారం
## ఇది కృత్రిమ కొరతేనా.?
## అక్రమాలను అరికట్టాలని ప్రజల డిమాండ్

**అక్షరకలం యాదాద్రిభువనగిరి**

జిల్లాలో ఇంధన సెగలు సామాన్య వినియోగదారుడిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఒకవైపు అంతర్జాతీయ పరిణామాలతో ధరలు పెరుగుతుంటే, మరోవైపు స్థానిక పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.గ్యాస్ బుకింగ్ నుంచి డెలివరీ వరకు అన్నీ ఇబ్బందులే. వంటగ్యాస్ విషయంలో జిల్లావ్యాప్తంగా వినియోగదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.సాంకేతిక కారణాలో లేక సరఫరా లోపమో తెలియదు కానీ, చాలా ప్రాంతాల్లో సిలిండర్లు బుకింగ్ కావడం లేదు. ఒకవేళ బుకింగ్ పూర్తయి, కన్ఫర్మేషన్ మెసేజ్ వచ్చినా.. డెలివరీ బాయ్స్ మాత్రం ఇంటి ముంగిటకు రావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని గృహిణులు వాపోతున్నారు.

**యుద్ధ మేఘాలు.. ధరల సెగలు...**

ఇజ్రాయెల్, అమెరికా, ఇరాన్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం అంతర్జాతీయంగా చమురు ధరలపై ప్రభావం చూపుతోంది. ఫలితంగా పెట్రోల్, డీజిల్ మరియు నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగి సామాన్యుడి బడ్జెట్‌ను తలకిందులు చేస్తున్నాయి.

**-పవర్ పేరుతో 'అదనపు' దోపిడీ.?**

ప్రభుత్వరంగ చమురు సంస్థలైన ఇండియన్ ఆయిల్, హిందుస్థాన్ పెట్రోలియం ఈ నెల 20 నుంచి పవర్ డీజిల్



ధరను లీటరుకు రూ. 22.03 పైసలు పెంచుతున్నట్లు ప్రకటించాయి. అయితే, దీనిని అదునుగా తీసుకున్న జిల్లాలోని పలు పెట్రోల్ బంక్ యాజమాన్యాలు సరికొత్త ఎత్తుగడ వేస్తున్నాయి. సాధారణ పెట్రోల్ అందుబాటులో లేదని చెబుతూ చాలా చోట్ల 'నో స్టాక్' బోర్డులు పెడుతున్నారు. సాధారణ పెట్రోల్ కోసం వచ్చే వాహనదారులకు బలవంతంగా 'పవర్ పెట్రోల్' పోస్తున్నారు. దీనివల్ల వినియోగదారులు లీటరుకు అదనంగా పది రూపాయల భారాన్ని భరించాల్సి వస్తోంది.

**అధికారుల ప్రకటనలకు, క్షేత్రస్థాయికి పొంతన ఏది..**

జిల్లాలో ఇంధన కొరత ఏమీ లేదని, సరఫరా సజావుగానే సాగుతోందని అధికారులు ఒకవైపు ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. స్టాక్ ఉన్నా కావాలనే బంక్ యాజమాన్యాలు కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పవర్ పెట్రోల్ పేరుతో వినియోగదారులను దోచుకుంటున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని జిల్లా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, గ్యాస్ డెలివరీ సజావుగా జరిగేలా చూడటంతో పాటు, పెట్రోల్ బంకుల్లో సాగుతున్న అక్రమాలను అరికట్టాలని వినియోగదారులు కోరుతున్నారు.

**కృత్రిమ కొరతను నివారించాలి.....కొదారి వెంకటేష్**
**(వినియోగదారుల సంఘం అధ్యక్షులు )**

యాదాద్రి భువనగిరి జిల్లాలో పెట్రోల్, డీజిల్, వంటి గ్యాస్, నిత్యావసర వస్తువుల కృత్రిమ కొరతను అధికారులు అరికట్టాలని వినియోగదారుల సంఘం అధ్యక్షులు కొదారి వెంకటేష్ కోరారు. జిల్లాలో కొందరు వ్యాపారులు యుద్ధం జరుగుతున్న కారణంతో వస్తువులను బ్లాక్ చేసి, గోదాం లలో దాచిపెట్టి కృత్రిమ కొరతను సృష్టించి వినియోగదారులను అయోమయంలో పడేస్తున్నారని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు కృత్రిమ కొరతను చిత్తశుద్ధితో నివారించాలని ఆయన కోరారు.

# సఖి సెంటర్ సందర్శించిన జిల్లా కలెక్టర్

## నూతన భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆదేశం

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

జిల్లాలో మహిళల భద్రత, సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సఖి సెంటర్‌ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గురువారం సందర్శించారు.భువనగిరి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో గల సఖీ సెంటర్ ను కలెక్టర్ సందర్శించి సఖీ సెంటర్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సెంటర్‌లో అందిస్తున్న సేవలను పరిశీలించి, బాధిత మహిళలకు అందుతున్న సహాయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సఖీ సెంటర్ కి ఎలాంటి కేసులువస్తున్నాయని, వచ్చిన కేసులకు ఎలా కౌన్సిలింగ్ ఇస్తున్నారని అడిగారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సఖి సెంటర్ కీలక పాత్ర పోషించాలన్నారు.





సఖి సెంటర్‌లో మహిళలకు అందిస్తున్న కౌన్సెలింగ్, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న మహిళలకు తక్షణ సహాయం అందించే విధంగా సిబ్బంది పనిచేయాలన్నారు. అనంతరం మాస్ కుంటలో నిర్మాణం లో ఉన్న సఖి భవనాన్ని కలెక్టర్ సందర్శించి పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. తర్వాత సింగన్న గూడెంలో నిర్మాణంలో ఉన్న బాల సదనం భవనాన్ని సందర్శించి. పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయించాలని టి ఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సి (ఖాఖౌ×ణజ) డీ ఈని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, పంచాయతీరాజ్ ఇంజనీర్లు ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భూసేకరణను వేగవంతం చేయాలి .. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**అక్షరకలం నల్గొండ**

ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.గురువారం కలెక్టరేట్ తన ఛాంబర్ లో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో ప్రాజెక్టుల భూసేకరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఉదయ సముద్రం, మాధ ఎడవల్లి, శివన్నగూడెం, అంబ భవాని, డిండి, నక్కలగండి, ఏకేబియర్, పెండ్లిపాకల చింతచెట్టు తండా తదితర ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ప్రాజెక్టుల వారీగా పురోగతిని సమీక్షిస్తూ, భూసేకరణ, పునరావాసం (అర్ అండ్ అర్), పరిహారం చెల్లింపుల అంశాల్లో ఎలాంటి ఆలస్యం లేకుండా



చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.భూసేకరణ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించి, రైతులకు సమయానికి పరిహారం చెల్లించాలని స్పష్టం చేశారు. ప్రాజెక్టులు పూర్తయితే వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, రైతులకు ప్రత్యక్ష లబ్ధి చేకూరుతుందని తెలిపారు.ఆర్ ఒ ఆర్ కాలనీల్లో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించాలని, పునరావాసం పొందిన కుటుంబాలకు అవసరమైన అన్ని సదుపాయాలు అందించాలన్నారు. విభాగాల మధ్య సమన్వయం పెంపొందించి పనులను వేగవంతం చేయాలని చెప్పారు.ప్రతి వారం పురోగతి నివేదికను సమర్పించాలని,నిర్దేశించిన గడువులోపు పనులు పూర్తిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి,ఇతర అధికారులు, ఇరిగేషన్ అధికారులు హాజరయ్యారు .

# గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన వెంపటి విద్యార్థులు

**అక్షరకలం తుంగతుర్తి**

తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీసెట్ --2026 ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, వెంపటి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లాలో ప్రథమ స్థానాన్ని సాధించడం జరిగింది ఈ పరీక్షకు పాఠశాల నుండి మొత్తం 35 మంది విద్యార్థులు హాజరుకాగా, వారిలో 28 మంది విద్యార్థులు అర్హత సాధించి సీటు పొందారు. ఇది పాఠశాల ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల సహకారం కలిసి సాధించిన విజయం. ఈసందర్భంగా పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులను అభినందించడం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనరసమ్మ మాట్లాడుతూ మాపాఠశాల విద్యార్థులు సాధించిన ఈ విజయము ఎంతో గర్వకారణమని గ్రామీణ ప్రాంతంలో ఉన్నప్పటికీ పిల్లలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొని ఉన్నత లక్ష్యాలను చేరగలరని మరోసారి నిరూపించారని ఉపాధ్యాయులు ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, నిరంతర సాధనతో ఈ ఫలితాలను సాధించగలిగారనితల్లిదండ్రులు కూడా పిల్లల విద్యపై ఆసక్తి చూపడం వల్లే ఈ విజయశీ సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో ఇంకా మంచి ఫలితాలు సాధించేందుకు పాఠశాల తరపున అన్ని విధాల కృషి చేస్తామనిఅన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు పునాది స్థాయి నుంచే సరైన మార్గదర్శనం,సాధన,పరీక్షలపై అవగాహన కల్పించడం ద్వారా ఈ ఫలితాలు సాధించగలిగామని తెలిపారు. విజయం సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాల ఉపాధ్యాయ బృందానికికృతజ్ఞతలు తెలిపారుగ్రామ పెద్దలు ఈ విజయాన్ని ప్రశంసిస్తూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ విజయంతో వెంపటి పాఠశాల జిల్లా స్థాయిలో ఒక ఆదర్శ పాఠశాలగా నిలిచిందని అందరూ అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయబృందం భీవనపల్లి శ్రీనివాస్,మల్లెపాకరవీందర్,గట్టు మాధవి, నిమ్మరబోయిననవీన, బండారు భవాని, జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రమ్, మాలోతు కృష్ణ, గుండ్ల ఆంజనేయులు,రామణబోయిన మౌనిక, అబ్బగాని మంజుల,శీలోజు రమాదేవిలు పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు.....

### - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్....



**మెదక్ /కొల్చారం మార్చి 26(అక్షర కలం):-**

జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశంలో జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. జిల్లాలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గురువారం మెదక్ కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లా స్థాయి శాండ్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు తాసిల్దార్లు , మైనింగ్ ,ఇరిగేషన్, పంచాయతీ హౌసింగ్ అధికారులతో కలిసి తో కలిసి పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఏప్రిల్ 1 నుండి 100% ఇసుక సరఫరా "మన ఇసుక వాహనం" ద్వారా ఆన్‌లైన్ విధానంలోనే నిర్వహించాలని స్పష్టం చేశారు. ఇసుక రవాణా పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరగాలని అధికారులను ఆదేశించారు. ఇసుక అక్రమంగా ఇసుక రవాణా చేసే వాహనాలు పట్టుబడితే బైండోవర్ కేసులు నమోదు చేసి జరిమానా విధించాలనిఆదేశించారు.ప్రతి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో ఇసుక అందించేందుకు ఆన్లైన్లో నమోదు చేయించాలన్నారు. పోలీస్, రెవెన్యూ, మైనింగ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఒక మొబైల్ టీం ఏర్పాటు చేసి అక్రమంగా ఇసుక రవాణానుఅడ్డుకోవాలన్నారు. తహసీల్దార్లు వారానికి కనీసం రెండు సార్లు రీచ్లను సందర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# లైంగికదాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష....

### - లక్ష జరిమానా విధించిన కోర్టు...

### - జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు.....

**మెదక్, కొల్చారం మార్చి 26( అక్షర కలం):-**

మహిళలు, చిన్నారులపై లైంగిక దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. తుప్రాన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో నిందితుడిని కోర్టు దోషిగా తేల్చి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించినట్లు వెల్లడించారు. తుప్రాన్ పీఎస్ పరిధిలోని జండపల్లి గ్రామానికి చెందిన సోమగారి భాస్కర్ (27) బాలికపై లైంగిక దాడి పలుపడినట్లు ఫిర్యాదు అందడంతో అప్పటి ఎస్ఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేశారు.



అనంతరం అప్పటి దర్యాప్తు అధికారి సీఐ శ్రీధర్ సమగ్రంగా విచారణ జరిపి సాక్ష్యాధారాలను సేకరించి, పక్క ఆధారాలతో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావల్లి నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1 లక్ష జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు,జరిమానా మొత్తాన్ని బాధితురాలికి పరిహారంగా చెల్లించాలని కోర్టు ఆదేశించిదని తెలిపారు.కేసు విజయవంతంగా నడిపించడంలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. బాలయ్య, భారోసా లీగల్ ఆఫీసర్ అడ్వకేట్ కే. స్వేత కీలక పాత్ర పోషించారు. తూప్రాన్ ఎసై గంగరాజు, జిల్లా లైజనింగ్ ఆఫీసర్ బి. విఠల్, పీసీలు జి. కృష్ణ, సీడీఓ నాగరాజు తదితరులు సమన్వయం చేశారు.ఇలాంటి కేసుల్లో వేగంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# డబ్బాలలో పెట్రోల్, డీజిల్ నిల్వ చేయడం నిషేధం....- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు....

**మెదక్ /కొల్చారం మార్చి 26 (అక్షర కలం):-**



మెదక్ జిల్లాలో పెట్రోల్, డీజిల్‌ను డబ్బాలు, ప్లాస్టిక్ కంటైనర్లు లేదా వాటర్ బాటిళ్లలో పోయడాన్ని పూర్తిగా నిషేధించాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఒక ప్రకటన లో తెలిపారు. ఇంధనాన్ని డబ్బాలలో నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం అధికంగా ఉంటుందని హెచ్చరించారు.ప్రజల భద్రత దృష్ట్యా ఎవరూ కూడా పెట్రోల్, డీజిల్‌ను ఇంట్లో లేదా ఇతర ప్రదేశాల్లో డబ్బాలలో నిల్వ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ప్లాస్టిక్ బాటిళ్లలో నిల్వ చేయడం వల్ల లీకేజీలు, అగ్ని ప్రమాదాలు, పేలుళ్లు సంభవించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు చట్టపరమైన సమస్యలకు దారితీసే అవకాశముందని తెలిపారు.అదేవిధంగా, ఈ మేరకు పెట్రోల్ బంక్ డీలర్లకు స్పష్టమైన సూచనలు జారీ చేస్తూ, తమ బంక్ ప్రాంగణంలో "డబ్బాలలో పెట్రోల్, డీజిల్ పోయడం నిషేధం" అనే బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. బంక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.ఇక, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న రెండు పెట్రోల్ బంకులను నెలరోజుల్లో ప్రారంభించి, ప్రజలకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్‌ను అందిస్తామని ఎస్పీ తెలిపారు.

# ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన భూక్య రవికుమార్ నాయక్.

**అక్షర కలం / ఇల్లందు**



ఇల్లందు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో గురువారం 2026--2027 ఆర్థిక సంవత్సరానికి గాను ఇల్లందు బార్ అసోసియేషన్ ఎన్నికలు ఉత్కంఠ భరితంగా జరిగిన హోరాహోరు పోరులో 10 ఓట్ల మెజార్టీతో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా భూక్య రవికుమార్ నాయక్ ఎన్నికయ్యారు. ప్రముఖ సీనియర్ న్యాయవాది దంతాల ఆనంద్ అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా, మరో ఎన్నికల సహాయాధికారిగా సీనియర్ న్యాయవాది పాలమూరు బాలకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటలకు జరిగిన పోలింగ్ లో 49 మంది న్యాయవాదులకు ఓటు హక్కు ఉండగా 48 మంది హాజరయ్యారు. 48 మంది న్యాయవాదులలో అధ్యక్షులుగా భూక్య రవికుమార్ నాయక్, కీర్తి కార్తిక్ పోటీపడ్డారు. ఈ పోటీలో భూక్య రవికుమార్ నాయక్ కు 29 ఓట్లు రాగ, 19 కీర్తి కార్తీక్ కు ఓట్లు వచ్చాయి.

# మున్సిపల్ పన్నులను 100 శాతం వసూలు చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 26:**

మున్సిపల్ పరిధిలో పన్నులను 100 శాతం వసూలు



చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి



చంద్రయ్య తెలిపారు. గురువారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ తో కలిసి పన్నుల వసూలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, మున్సిపల్ అభివృద్ధి కొరకు పన్ను వసూలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న బకాయిలను త్వరితగతిన వసూలు చేసే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. పన్నుల వసూలు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు అందించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వేసవికాలం అయినందున ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు నిబంధనల ప్రకారం త్వరగా ఇల్లు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి

### జిల్లా అదనపు క లెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 26:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. గురువారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ 1 రాజీవ్ నగర్ లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని



మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అధికారులతో కలిసి పారిశుధ్యం, అభివృద్ధి పనుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిబంధనలకు లోబడి త్వరగా ఇల్లు నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మురుగు కాలువ సమస్య, పట్టణ ఆరోగ్య ఉప కేంద్రంలో నెలకొన్న సమస్యలు, ఇంటి పై నుండి విద్యుత్ తీగలు వెళ్లడంతో నిర్మాణ పనులకు ఆటంకం కలుగుతుందని ప్రజలు జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు త్రాగునీరు, వీధి దీపాలు, మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రవాణా శాఖలో రేడియం స్టిక్కర్ "రగడ"

### ఏజన్సీ పద్దతి విధానంతో బొరుమంటున్న వాహనచోదకులు

### మీటరుకు రూ.150 చొప్పున ఫీజు చెల్లించాలి.

### వాహనాలకొలతలు,ఫోటోలు,ఫీజు నమోదు చేస్తేనే ఫిట్నెస్ కు ఫిట్

### లేదంటే అన్ ఫిట్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

రవాణా శాఖలో రేడియం స్టిక్కర్ "రగడ"బుధవారం నుంచి నెలకొంది.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం క్యూఆర్ కోడ్ పేరుతో వాహనాలకు రేడియం స్టిక్కరింగ్ ప్రైవేట్ ఏజన్సీలకు అప్పగించింది.వాహనాలకు రేడియం స్టిక్కరింగ్ కలిగి ఉంటే,రాత్రి వేళల్లో రోడ్డుపై వచ్చే ఎదుటి వాహనదారులకు స్టిక్కర్ రీఫ్లేక్షన్ కండ్లపై పడి.. ప్రమాదాలు నివారించ వచ్చనే ఉద్దేశ్యంతో,వాహనాలకు రేడియం స్టిక్కర్ విధానాన్ని తప్పనిసరి అని రోడ్డుభద్రత నియమల్లో ప్రవేశ పెట్టింది.ఈ విధానాన్నిబుధవారం నుంచి సదరు ఏజన్సీ బాద్యులకు ఆయా రవాణా కార్యాలయాల్లో వాహనాలకు "క్యూ ఆర్ కోడ్" పేరుతో స్టిక్కరింగ్ బాదుడు ను షురూ చేశారు.దింతో ఖమ్మం జిల్లా రవాణా శాఖ ఆఫీస్ కు వాహనదారులు తమ వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్(ఎఫ్సి) నిమిత్తం వచ్చే వారు తప్పనిసరిగా స్టిక్కరింగ్ వేయించుకుంటేనే సర్టిఫికెట్ పొందుతారని,లేదంటే రాదని బాద్యులు చెప్పడంతో నోరెల్లపెడుతున్నారు.సదరు ఏజన్సీ బాద్యులు ఆయా కేటగిరికి



చెందిన వాహనాల కొలతలు తీసుకుని,స్టిక్కరింగ్ వేసి అట్టి వాహనాల ఫోటో కొలతలు,వాహన నెంబర్,చెల్లించిన ఫీజు ఆన్లైన్ లో నమోదు చేస్తేనే ఫిట్నెస్ సర్టిఫికెట్ చేతికొస్తోంది. లేదంటే ఫిట్నెస్ సర్టిఫికెట్ ప్రాసెస్ ముందుకెళ్తోంది.లేదంటే వాహనాలు అన్ ఫిట్ గా ఉండి పోతాయి. వాహనదారులు మీటర్ స్టిక్కరింగ్ కు రూ.150 ల చొప్పున ఎంత కొలత ఉంటే అంతా చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఆర్టీసీ సంస్థకు చెందిన రెండు బస్సులు ఫిట్నెస్ కోసం రవాణా శాఖ ఆఫీస్ కు రాగా,సదరు ఏజన్సీ బాద్యులు కొలతలు వేసి క్యూఆర్ కోస్ స్టిక్కరింగ్ కు రూ.7 వేలు చెల్లిస్తేనే ఫిట్నెస్ జారీ చేస్తారని చెప్పడంతో వెనుదిరిగి వెళ్లిపోయారు.ఆల్రెడీ ఆ బస్సులకు స్టిక్కరింగ్ ఉండగా,మళ్ళీ స్టిక్కరింగ్ అవసరమా అని ఏజన్సీ బాద్యులను అడిగితే, ఐనా వేయించుకోవాల్సిందేనని హుకుం జారీ చేశారు.సమయానికి చేతిలో డబ్బులు లేని వాహనదారులు తమ వాహనాలను ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండానే రోడ్డు ఎక్కిస్తున్నారు.

**వాహనదారులపై పడనున్న ఆర్థిక భారం.**

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్టిక్కరింగ్ ప్రైవేట్ ఏజన్సీ విధానంతో వాహనాల ఫిట్నెస్ నిమిత్తం వచ్చే యజమానులపై పెను ఆర్థిక భారం పడనుంది.గతంలో ఆటో,బస్సు,లారీ,కారు ఇతరేతర వాటిపై పూర్తిగా రేడియం స్టిక్కరింగ్ వేయించినప్పటికి రూ.1000 లు ఖర్చు దాటేది కాదని,ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కొత్త పాలసీ విధానంతో చిన్న వాహనానికి రూ.2 వేల నుంచి పెద్ద వాహనంకు రూ.7 వేలు వాహనదారులకు అదనపు ఫీజు భారంగా మారింది.ఈ విధానం ఇప్పుడు వాహనదారులకు తలనొప్పిగా మారింది.తొలుత వాహనదారులకు అవగాహన కల్పించక పోవడంతో,ఫిట్నెస్ నిమిత్తం కార్యాలయానికి వెళ్లిన వారికి చుక్కలు కనిపిస్తున్నాయి.ఆర్థిక స్థోమత ఉన్న కొందరు వాహనాదారులు స్టిక్కరింగ్ వేయించుకుని రోడ్డు భద్రత నియమాలు పాటిస్తున్నారు.అస్థోమత లేని వారు ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకపోతే ఏమవుద్దిలే అని నిస్సహాయ స్థితిలో వాహనాలను రోడ్డు ఎక్కిస్తున్నారు.తక్షణమే రేడియం స్టిక్కరింగ్ కొలతల విధానా ఏజన్సీ నిర్వహణను ప్రభుత్వం రద్దు చేయాలని ఆయా ప్రజా,కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**ఉపాధి కోల్పోతున్నారు....**

ప్రభుత్వంకొత్తగా ప్రవేశ పెట్టిన రేడియం స్టిక్కర్ పాలసితోరెండు దశాబ్దాలుగా ఖమ్మం రవాణా శాఖ కార్యాలయ ఆరుబయట వాహనాలకు రేడియం స్టిక్కర్ తో పాటు పెయింట్ వేసి జీవనాధారం పొందే పలువురు కార్మికులు ఉపాధి కోల్పోవాల్సి వస్తోంది.రవాణా శాఖ ఆఫీస్ కు ఫిట్నెస్ నిమిత్తం వచ్చే వాహనాలకు స్టిక్కర్ వేస్తూ జీవనాధారం పొందే కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. బయట స్టిక్కరింగ్ పైనే ఆధారపడి జీవనోపాధి పొందే కార్మికులు ఎంత పెద్ద వాహానానికి అయిన రూ.1000 లు ఛార్జ్ చేసి స్టిక్కరింగ్ వేసేవారు.ఇప్పుడు వారు ఉపాధి కోల్పోయారు.ప్రభుత్వం స్టిక్కరింగ్ బాధ్యతను ప్రైవేట్ ఏజన్సీకి అప్పగించడంతో వాహనాదారుల జేబుకు చిల్లు పడుతోంది.

# ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ(ఖీూ) సర్వేను విజయవంతం చేయాలి... డీఈవో నాగలక్ష్మి ,

**అక్షర కలం / భద్రాచలం**

భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, జాతీయ విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి, రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి ఆధ్వర్యంలో ఈ నెల ముప్పై, ముప్పై ఒక్క టో తేదీలలో జిల్లాలో ఎన్నిక చేసిన పొందొమ్మిది పాఠశాలల్లో జరిగే ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ ను సమర్ధవంతంగా నిర్వహించాలని ఉపాధ్యాయ విద్యా కళాశాల భద్రాచలం విద్యార్థులతో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి బి. నాగలక్ష్మి అన్నారు. ఈ సర్వే కొరకు ఎన్నిక చేయబడిన ఛాత్రోపాధ్యాయులకు ఉపాధ్యాయ విద్యా కళాశాల, భద్రాచలంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన ఆమె విద్యార్థులను ఉద్దేశించిమాట్లాడుతూ,ఈఛాత్రోపాధ్యాయులంతా భవిష్యత్తులో కాబోయే ఉపాధ్యాయులు కావున భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఇటువంటి సర్వేలో పాల్గొనడం ద్వారా గ్రామస్థాయిలో పాఠశాల స్థితిగతులు అదేవిధంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందని, దీని ద్వారా చాత్రోపాధ్యాయులు వారి శిక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని సూచించారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్ మాట్లాడుతూ ఈ సర్వే పూర్తిగా ట్యాబ్ ఆధారంగా జరుగుతుందని, ఈ ట్యాబ్ ఆధారంగా జరిగే సర్వే కొరకు చాత్రోపాధ్యాయులకు పూర్తిస్థాయిలో రెండు రోజులపాటు శిక్షణ అందించి వారికి టాబ్లు కూడా అందించి దాని ద్వారా సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వే



జిల్లాలోని ఎన్నిక చేసిన పొందొమ్మిది పాఠశాలల్లో గల రెండు వందల అరవై ఎనిమిది మంది విద్యార్థులపై ఈ సర్వే నిర్వహించబడుతుందని తెలిపారు. ఛాత్రోపాధ్యాయులకు ఇరవై ఆరు మరియు ఇరవై ఎనిమిది తేదీలలో రెండు రోజులపాటు ఈ శిక్షణ నిర్వహిస్తామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ భవాని మాట్లాడుతూ ఇటువంటి సర్వేలో తమ కళాశాల విద్యార్థులు పాల్గొనటం చాలా ఆనందదాయకమని, ఈ సర్వే ద్వారా విద్యార్థులు తమ అభ్యసనను పూర్తిస్థాయిలో మెరుగుపరచుకొని మంచి ఉపాధ్యాయులుగా సమాజంలోకి ప్రవేశిస్తారని అన్నారు. ఈ శిక్షణకు రిసోర్స్ పర్సన్స్ గా రవికుమార్, హరిదాస్ వ్యవహరించగా సాంకేతిక నిపుణులుగా కార్తీక్, అల్లూరి రెడ్డి వ్యవహరిస్తున్నారు.

# పనులను వేగవంతం చేయాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 26:**

బాలసదనం భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో చేపట్టిన బాలసదనం భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య అంచనా నిధులతో బాలసదనం భవన నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, పనులు త్వరగా పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి విస్తరణలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మందమర్రి, మార్చి 26 అక్షర కలం ప్రతినిధి:**

జాతీయ రహదారి 63 విస్తరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం మండలంలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని తిమ్మాపూర్ ప్రాంతంలో ఆర్మూర్ నుండి చంద్రాపూర్ జాతీయ రహదారి 63 పనులను మండల తహశీల్దార్ సతీష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, అభివృద్ధిలో భాగంగా చేపట్టిన జాతీయ రహదారి విస్తరణ పనులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పట్టణ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును మండల తహశీల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించాలని, మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను నిబంధనలకు లోబడి చేపట్టేలా అవగాహన కల్పించాలని, నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్ను, ఇతర పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డును సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. నివాసాల నుండి సేకరించిన చెత్తలో ఉపయోగకరమైన వాటిని వేరుచేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు మెట్లపై జారి పడిన బాలిక -- ముఖానికి తీవ్ర గాయాలు

## అప్రమత్తత లోపం ప్రాణాపాయానికి దారి తీస్తుందా?

**గండీడ్, మార్చ్ 26, అక్షర కలం :**

మండలంలో నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచిన సంఘటనలో, బస్సు దిగే క్రమంలో మెట్లపై నుంచి జారిపడిన బాలికకు తీవ్ర గాయాలు అయ్యాయి. కొమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన అనూష (15), తండ్రి వెంకటయ్య, సాధారణంగా బస్సు నుంచి దిగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సాక్షుల వివరాల ప్రకారం, బస్సు పూర్తిగా ఆగకముందే దిగేందుకు ప్రయత్నించడంతో లేదా మెట్లపై జారి పడడంతో అనూష కింద పడిపోయింది. ఈ ఘటనలో ఆమె ముఖంపై తీవ్రంగా దెబ్బలు తగిలి రక్తస్రావం జరిగింది. ఒక్కసారిగా జరిగిన ఈ ప్రమాదంతో అక్కడున్న ప్రయాణికులు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్పందించిన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, అతి తక్కువ సమయంలోనే అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్నారు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ జానమ్మ, పైలట్ అక్బర్ సమర్థంగా స్పందించి, బాలికకు ప్రాథమిక చికిత్స అందించారు. రక్తస్రావాన్ని అదుపులోకి తీసుకువచ్చి, అత్యవసరంగా మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అనూషకు వైద్యులు చికిత్స అందిస్తూ పర్యవేక్షిస్తున్నారు. ప్రమాదం జరిగిన తీరు పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బస్సులు పూర్తిగా ఆగకముందే ప్రయాణికులు దిగడం, ఎక్కడం వంటి అలవాట్లు ప్రమాదాలకు దారి తీస్తున్నాయని, డ్రైవర్లు, కండక్టర్లు కూడా మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రజలు



కోరుతున్నారు. ఈ ఘటన మరోసారి రోడ్డు భద్రతపై అప్రమత్తత అవసరాన్ని గుర్తు చేసింది. ప్రాణాల కంటే వేగం ముఖ్యమా అనే ప్రశ్నను ఈ సంఘటన లేవనెత్తుతోంది.

# బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 26:**

జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం





వినోద్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మున్సిపల్ కమిషనర్ సంపత్, చైర్ పర్సన్ దావ స్వాతి, వైస్ చైర్ పర్సన్ సత్యనారాయణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో వివిధ విభాగాలలో పని చేస్తున్న సిబ్బందికి సకాలంలో వేతనాలు అందించాలని, ఈ మేరకు మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్ను, ఇతర పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించేందుకు డిఎంఎఫ్టి నిధుల నుండి ఆటోలు అందించడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ అభివృద్ధికి సిఎస్ఆర్ నిధుల నుండి 2 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, విద్యుత్ బిల్లులు తగ్గించే ఆలోచనలో భాగంగా సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో నిరంతరం త్రాగునీటిని సరఫరా చేసేందుకు పనులు కొనసాగుతున్నాయని, ముల్కల్ల నుండి నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో సమృద్ధిగా నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని వార్డులలో సిబ్బంది కొరత ఉన్నట్లయితే సమకూర్చుకునేందుకు పాలకవర్గం సమన్వయంతో చర్యలు తీసుకోవచ్చని, ప్లాస్టిక్ వ్యర్థాలను నిబంధనల ప్రకారం విక్రయించి మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లలో షాపులు తీసుకున్న వారి వద్ద నుండి అద్దె క్రమం తప్పకుండా వసూలు చేయాలని, ఖర్చులు తగ్గించి ఆదాయం పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2026-27 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ 32 కోట్ల 42 లక్షల రూపాయల అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారని, ఇందులో 4 కోట్ల 77 లక్షల రూపాయలు సాధారణ ఆదాయం ( గ్రాంట్లు కాకుండా), 26 కోట్ల 28 లక్షల రూపాయల గ్రాంట్లు, 81 లక్షల రూపాయల డిపాజిట్లు, అడ్వాన్సులు, 55 లక్షల రూపాయల నిలువ ఉంటుందని తెలిపారు. బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో 1 సంవత్సర కాలంలో మురికివాడలను పూర్తిగా అభివృద్ధి చేసే విధంగా అందరి సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, మున్సిపల్ పరిధిలోని పారిశుద్ధ్యం, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంపై పాలకవర్గ సభ్యులు జవాబుతారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్ని రంగాలను అభివృద్ధి చేసే విధంగా బడ్జెట్ కేటాయించడం జరుగుతుందని, ఆయా కేటాయింపుల ప్రకారంగా నిధులను వినియోగించి అభివృద్ధి చర్యలు చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అర్హత గల ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డుల కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీనీ కాంట్రాక్టులు,కమీషన్ ఏజెంట్ల నుండి కాపాడుకుందాం!!

## ఓయు జాక్ అధ్యక్షులు, టిజేఎస్ పార్టీ ముధోల్ నియోజకవర్గ సర్ధార్ వినోద్ కుమార్ :

**హైదరాబాద్ : మార్చి 26, ( అక్షర కలం న్యూస్ ):**

బాసర ట్రిపుల్ ఐటినీ కాంట్రాక్టులు, కమీషన్ ఏజెంట్ల నుండి కాపాడుకుంటామని ఓయు జాక్ అధ్యక్షులు, టీజేఎస్ పార్టీ ముధోల్ నియోజకవర్గ ఇన్చార్జి సర్ధార్ వినోద్ కుమర్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. గత కొద్ది కాలం నుండి బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థులు ఎదురుకొంటున్న సమస్యలను మీడియాతో ఈ సందర్భంగా పేర్కొన్నారు. బాసర ట్రిపుల్ ఐటీనీ గొప్ప లక్ష్యాలతో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం నెలకొల్పిందనీ అది కేసీఆర్ ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని నాడు కేసీఆర్ పదేళ్ల పాలనలో అనునిత్యం బాసర ట్రిపుల్ ఐటీ పరిరక్షణ కోసం, విద్యార్థుల ఆత్మహత్యల మీద,విద్యార్థుల న్యాయమైన హక్కుల కోసం,నాణ్యమైన ఆహారం,వసతి కోసం ఫుడ్ పాయిజన్ ఘటనల మీద కొట్లాడి వారి హక్కులను పరిరక్షించిన చరిత్ర తమదని,విద్యార్థి సంఘాల నాయకులుగా విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కొట్లాడి ఆ విద్యాసంస్థను కాపాడుకున్నామని ఓయు జేఏసీ అధ్యక్షులు సర్ధార్ వినోద్ కుమార్ తెలిపారు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడే ప్రయత్నం చేస్తూ ముందుకు వెళ్తుందని దానిలో భాగంగానే 18 నెలల క్రితం నూతన వీసీలను నియమించిందని తెలిపారు ఆ సందర్భంలో నాడు కేసీఆర్ జమానాలో బాసర ట్రిపుల్ ఐటీనీ నాశనం చేసిన ఘనుడు నాటి ఇంచార్జ్ వీసీ వెంకట రమణ అని ఆ సందర్భంలో నాడు బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులతో కలిసి భారీ స్థాయిలో పోరాటం నిర్వహించి ప్రజా ప్రభుత్వం వచ్చాక ఆ లంచగొండి వెంకట రమణను తన ఇన్ ఛార్జ్ వీసీ పదవి నుండి తొలగించిన చరిత్ర తమదని తెలిపారు అలాగే నిరంతరం విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా సాగుతూ ముందుకు పోతున్న తరుణంలో బాసర ట్రిపుల్ ఐటీ ఇంచార్జ్ వీసీగా జేఎన్ టీయు కు చెందిన అలిసేరి గోవర్ధన్ ను నియమించిందనీ ఆ సందర్భంలో పూర్వం వీసీలు చేసిన సంస్థగత తప్పులను,అకడమిక్ సిస్టమ్ ను నాశనం చేసినట్లు తిరిగి చెయ్యొద్దని తెలంగాణలో గ్రామీణ పేద విద్యార్థుల కోసం వారి బంగారు భవిష్యత్తు కోసం స్థాపించిన ఏకైక సంస్థ అయిన బాసర ట్రిపుల్ ఐటీనీ కాపాడుకుందామని తెలియజేశాం కానీ ఆ వెనుకబడ్డ ప్రాంతంలో అడిగే వారు లేరని దొరికిందే ఛాన్స్ అన్నట్టు,తిరిగి బాసర ట్రిపుల్ ఐటీనీ మళ్ళీ అవినీతి చక్రవర్తులకు అడ్డగా మార్చారని,ఏళ్లుగా అక్కడ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈసీ) లేదని దాన్ని ఆసరాగా చేసుకుని అవసరం లేని పనులను నామినేషన్ పద్ధతిలో తెల్ల పేపర్ల మీద పనులు చేస్తూ లక్షల రూపాయల నిధులను కొల్లగొడుతున్నారని ఒక ఇంజనీరింగ్ విభాగంలో గతంలో ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తికి తిరిగి హైదరాబాద్ నుండి తీసుకు వచ్చి బార్య భర్తలకు ఉద్యోగాలు ఇచ్చి లక్షల రూపాయల జీతాలను ఇస్తున్నారని,లేని పోస్ట్ ను వీసీ వారి వ్యక్తిగత అవసరాల కోసం(ఓఎస్డీ) పిఎ పోస్టునీ సృష్టించి బాసర ట్రిపుల్ ఐటీలో ఏళ్లుగా పని చేస్తున్న అధ్యాపకుల పట్ల చదువుతున్న విద్యార్థుల పట్ల ఓఎస్డీ అనుచితంగా ప్రవర్తిస్తూ,అన్పర్ల మెంటరీ బాషా మాట్లాడుతూ నిత్యం వారి మీద ఆధిపత్యం చేస్తూ బెదిరింపులకు పాల్పడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు బాసర ట్రిపుల్ ఐటీలో ఏళ్లుగా ఒకే వ్యక్తికి చెందిన మెస్ సంస్థకు అలాగే గతశీలో ఫుడ్ పాయిజన్ కు కారణమై, విద్యార్థుల పోరాటం వల్ల ఆ సంస్థ మీద స్తానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిన అదే సంస్థకు పేరు మార్చి తిరిగి మెస్ కాంట్రాక్టులు ఎందుకు ఇచ్చారో దాని వెనుక ఉన్న మతాలబు ముడుపుల వ్యవహారం ఏమిటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు ఆ కాంట్రాక్ట కేటాయింపు ప్రొసీజర్ వే లో నాడు ఒక ఉన్నతాధికారినీ టెక్నికల్ ఫైనాన్సియల్ బిడ్ సందర్భంగా అకస్మాత్తుగా ఎందుకు ఆ పోస్ట్ నుండి తొలిగించి అదే ఆహార సంస్థ దగ్గర ముడుపులు తీసుకుని వారికే కాంట్రాక్ట్ ఇచ్చిన ఘనులు ఈ వీసీ గోవర్ధన్,ఓఎస్డీ దర్శన్ అని తెలిపారు ఒక ఆహార సంస్థకే మెస్ కాంట్రాక్టులు ఇవ్వమని కోర్టు ఆర్డర్ ఇచ్చిందని వీరు బుకాయిస్తారని ఈ దేశంలో పలాన వారికి లబ్ది చేయండని ఏ కోర్టు ఆదేశాలు ఇవ్వదని, పరిశీలించమని గౌరవ కోర్టు చెబితే అదే సంస్థతో చేతులు కలిపి వారి దగ్గర ముడుపులు తీసుకుని మిలాకత్ అయ్యి తిరిగి మెస్ కాంట్రాక్టులు ఇచ్చారని ఇది కాదని సమాధానం చెప్పే ధైర్యం వీసీ, ఓఎస్డీ లకు లేదని తెలిపారు..

# రాజయోగి షాపింగ్ మాల్ యాజమాన్యం భక్తులకు హనుమాన్ జెండాలు పంపిణీ

**మందమర్రి, మార్చి 26 అక్షర కలం ప్రతినిధి:**

శ్రీరామనవమిని పురస్కరించుకొని పట్టణంలోని పాల చెట్టు సమీపంలో గల శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం రాజయోగి షాపింగ్ మాల్ యజమానులు మెరుగు రాజు, నర్మదలు భక్తులకు 265 హనుమాన్ జెండాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్ యజమాని రాజు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా హనుమాన్ భక్తులకు ఏదో ఒక విధమైన సేవలు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని కస్టమర్లు తమను ఆదరిస్తున్నందుకు దేవుడు తమకు ఆదరణ చూపిస్తున్నందుకు తమ వంతు సహాయంగా ఈ సేవ చేస్తున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. ఇలాగే ప్రతి పండుగలకు ఏదో ఒక సేవ చేస్తున్నమని, వినాయక చవితి సందర్భంగా వినాయక ప్రతిమలు భక్తులకు పంపిణీ చేశామని అన్నారు. దసరా, దీపావళి, ఉగాది పండుగలకు పట్టణ వాసుల సౌకర్యార్థం తక్కువ ధరలకే వస్త్రాలు విక్రయిస్తున్నట్లు తెలిపారు.



# "సురక్షితంగా గమ్యానికి చేరండి" కార్యక్రమంతో విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం

## లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ ప్రాణాంతకం... నిర్లక్ష్యం ప్రమాదాలకు దారి: జిల్లా ఎస్పీ డి. జానకి హెచ్చరిక

**మహబూబ్‌నగర్, మార్చి 26 (అక్షరకలం):**

విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన "సురక్షితంగా గమ్యానికి చేరండి" కార్యక్రమం భాగంగా మహబూబ్‌నగర్ రూరల్ పరిధిలోని తిరుమల హిల్స్ ప్రాంతంలోని రిషి జూనియర్ కళాశాలలో గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలను



పాటించకపోవడం వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, ఓవర్ స్పీడ్ తగ్గించడం, త్రిబుల్ రైడింగ్ నివారణ వంటి నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రాష్ డ్రైవింగ్, ఆపోజిట్ దిశలో ప్రయాణం చేయడం వంటి ప్రమాదకర చర్యలు ప్రాణాలకు ముప్పుగా మారుతాయని హెచ్చరించారు.



# హత్యాయత్నం కేసులో తీర్పు సంచలనం

## ముగ్గురికి 4 ఏళ్ల జైలు.. బాధితుడికి రూ.30 వేల పరిహారం

## పోలీసుల చాకచ్‌టక్యంతో న్యాయం -- ఎస్పీ డి.జానకి ప్రశంసలు

**మహబూబ్‌నగర్, మార్చి 26 (అక్షర కలం ):**

జిల్లాలో రెండు సంవత్సరాల క్రితం చోటుచేసుకున్న హత్యాయత్నం కేసులో న్యాయస్థానం కఠిన తీర్పు వెలువరించింది. నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో ముగ్గురు నిందితులకు ఒక్కొక్కరికి నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు



జరిమానా, పరిహారం చెల్లించాలని ఆదేశించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**భూవివాదమే కారణం... దాడి తీవ్రం**

2023 జనవరి 31న చన్నారెడ్డిపల్లి గ్రామంలో భూవివాదం నేపథ్యంలో యెరుకలి వెంకటయ్య (ఏ1), యెరుకలి శ్రీను (ఏ2), యెరుకలి మల్లేష్ (ఏ3) కలిసి బాధితుడు యెరుకలి చెన్నయ్యపై ప్రాణాంతక దాడికి పాల్పడ్డారు. ముందస్తు ప్రణాళికతో కర్రలు, కత్తులతో దాడి చేయడంతో బాధితుడికి తల, భుజాలు, వెన్ను, చేతులపై తీవ్రమైన గాయాలు అయ్యాయి. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

**వేగంగా కదిలిన పోలీసులు... అరెస్ట్‌లో చాకచక్యం**

ఈ ఘటనపై 2023 ఫిబ్రవరి 1న కేసు నమోదు చేసిన నవాబ్‌పేట్ పోలీసులు, మరుసటి రోజే నిందితులను అదుపులోకి తీసుకున్నారు. క్రైం నంబర్ 31/2023గా కేసు నమోదు చేసి, సాక్ష్యాధారాలను పటిష్టంగా సేకరించి కోర్టులో సమర్పించారు. దర్యాప్తు దశలో ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించి, నిందితులపై బలమైన కేసు నిర్మించారు.

**కోర్టు కఠిన తీర్పు**

విచారణ అనంతరం మహబూబ్‌నగర్ ప్రధాన సహాయ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి వి.ఈశ్వరయ్య కీలక తీర్పు వెలువరించారు. ముగ్గురు నిందితులకు ఒక్కొక్కరికి 4 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు మొత్తం రూ.6,000 జరిమానా విధించారు. అదనంగా బాధితుడికి పరిహారంగా మొత్తం రూ.30,000 (ప్రతి నిందితుడు రూ.10,000 చొప్పున) చెల్లించాలని ఆదేశించారు.

**పోలీసులపై ఎస్పీ ప్రశంసలు**

ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి ఎస్ఐ జి.పురుషోత్తం, అదనపు ప్రజాప్రతినిధి మొహమ్మద్ అవేజ్, ప్రస్తుత ఎస్‌హెచ్ఓ విక్రం, కోర్టు లైజన్ అధికారి కె.నర్సింహులు తదితర పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ డి.జానకి అభినందించారు.

**నేరాలకు అడ్డుకట్టే లక్ష్యం**

జిల్లాలో నేరాల నియంత్రణకు పోలీసులు కట్టుబడి ఉన్నారని, ఇలాంటి దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలు చట్టంపై విశ్వాసం ఉంచాలని, ఏ సమస్య వచ్చినా చట్టపరమైన మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలని సూచించారు.

# రోడ్డు భద్రత కోసం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

**ఉప్పల్, మార్చి 26(అక్షర కలం):**



మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, ఎన్ఎఫ్‌సీ రోడ్‌లో గణేష్ టీ పాయింట్ వద్ద ఉన్న యూ టర్న్‌ను మూసివేయాలని స్థానికులు కోరడంతో మాజీ కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కుషాయిగూడ సిఐ రాజు మరియు పోలీసు సిబ్బందితో కలిసి ఆయా ప్రాంతాలను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ గణేష్ టీ పాయింట్ వద్ద ఉన్న యూ టర్న్ కారణంగా ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే తిరుమల నగర్ కమాన్, వెంకటేశ్వర నగర్ చౌరస్తా, ఇంద్రనగర్ ఫేజ్-2 కమాన్, వసుంధర కాలేజ్ సమీప ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాల దృష్ట్యా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సిఐకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పై లింగారెడ్డి, మల్లేష్ గౌడ్, శివ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెయింట్ జేవియర్ హైస్కూల్ ఆన్యువల్ డే వేడుకలు

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామం సమీపంలో గల సెయింట్ జేవియర్ హైస్కూల్లో బుధవారం సాయంత్రం ఆన్యువల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎస్ సి ఆర్ టీ ప్రొఫెసర్ రవికాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అతిథుల సందేశాలు, చిన్నపిల్లల నృత్యాలు,ఆటపాటలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చైర్మన్ ఆంథోని రెడ్డి మాట్లాడుతూ సెయింట్ జేవియర్ స్కూల్ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కు పునాది అని తెలిపారు. మా స్కూల్లో చదువుతున్న విద్యార్థులు గొప్పవారుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. మా స్కూల్లో నైపుణ్యతకు ప్రాధాన్యమిస్తామని కేవలం చదువే కాకుండా క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించేందుకు ఉన్నత స్థాయి ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయబోతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మర్రెడ్డి,స్కూల్ టీచర్స్,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పెండింగ్ కేసుల వేగవంతమైన పరిష్కారంపై దృష్టి

## -- నాణ్యతతో కూడిన దర్యాప్తు చేయాలి : ఎస్పీ డి.జానకి

**మహబూబ్‌నగర్, మార్చి 26 (అక్షర కలం):**




జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలో అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసులు, మిస్సింగ్ కేసులు, ఎన్‌బీడబ్ల్యూలు (చీదీఔ), ఎస్సీ/ఎస్టీ కేసుల పురోగతిని సమగ్రంగా సమీక్షించారు. ప్రతి కేసు వివరాలను పరిశీలించి, పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కేసుల దర్యాప్తులో వేగం పెంచడంతో పాటు నాణ్యతకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్పీ పేర్కొన్నారు. ప్రతి కేసును పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని



తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ కేసుల్లో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. నేరాల నివారణలో భాగంగా ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధుల్లో రాత్రిపూట క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహించాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. డయల్-100 కాల్స్‌కు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి త్వరగా చేరుకోవాలని సూచించారు. బాధితుల సమస్యలను ఓపికగా విని వారికి అండగా నిలవాలని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా విధులు నిర్వహించాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (ఎన్‌బీ) రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వర్టికల్ డీఎస్పీ బాలాజీతో పాటు ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జడ్చర్లకు కొత్త బస్ రూట్లు -- డిపో మంజూరు చేయాలి!

## బస్టాండ్ల ఆధునీకరణ... గ్రామాలకు బస్ స్టాపులు అవసరం

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల, మార్చి 26 (అక్షర కలం):**

జడ్చర్ల నియోజకవర్గంలో ప్రజా రవాణా వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. కొత్త బస్ రూట్లు మంజూరు చేయడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో బస్ స్టాపులు ఏర్పాటు చేయాలని, ప్రస్తుత బస్టాండ్లను ఆధునీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అసెంబ్లీ ప్రాంగణంలో గురువారం జరిగిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేల సమావేశంలో వినతి పత్రాన్ని సమర్పించారు.

**రవాణా లోపాలపై ఆందోళన**

జడ్చర్ల పరిధిలో ఆర్టీసీ సేవలు ప్రజల అవసరాలకు తగినంతగా లేవని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు రవాణా సౌకర్యాల కొరతతో తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థులు, కార్మికులు, రైతులు ప్రయాణంలో ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

**విస్తృతంగా కొత్త రూట్ల ప్రతిపాదనలు**

రాజాపూర్, మిడ్జిల్, నవాబుపేట మండలాల్లో అనేక కొత్త బస్ రూట్లను ప్రతిపాదించారు. ముఖ్యంగా గ్రామాలను అనుసంధానించే విధంగా రూట్లను రూపొందించాలన్నారు. హైదరాబాద్ వరకు కనెక్టివిటీ కల్పించే మార్గాలను కూడా సూచించారు. గంగాపూర్ మీదుగా బస్ సర్వీసులను పెంచాలని ప్రత్యేకంగా కోరారు.

**బస్టాండ్ల ఆధునీకరణకు ప్రాధాన్యం**

జడ్చర్ల పట్టణంలోని పాత బస్టాండ్‌లో బస్సులు రాకపోకలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్త ఆర్టీసీ బస్టాండ్‌ను ఆధునీకరించి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, ప్లాట్‌ఫాంల సంఖ్యను పెంచాలని పేర్కొన్నారు.

**ప్రతి గ్రామానికి బస్ స్టాప్**

నిమ్మబాయిగడ్డ, గవర్నమెంట్ హాస్పిటల్, హౌసింగ్ బోర్డ్ కాలనీలతో పాటు పలు గ్రామాల్లో బస్ స్టాపులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యంగా బాలానగర్ మండలంలోని తాండాలు, దూరప్రాంత గ్రామాల్లో బస్ స్టాపులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

**జడ్చర్లకు డిపో -- కీలక డిమాండ్**

జడ్చర్ల ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న బస్ డిపోను వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. డిపో ఏర్పాటుతో సర్వీసులు పెరగడమే కాకుండా నిర్వహణ సౌకర్యాలు కూడా మెరుగుపడతాయని వివరించారు.

**మంత్రి సానుకూల స్పందన**

ఎమ్మెల్యే చేసిన ప్రతిపాదనలపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సమాచారం. జడ్చర్ల నియోజకవర్గంలో రవాణా రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా ఈ చర్యలు కీలకంగా మారనున్నాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కూరగాయ రైతులకు ప్రత్యేక గుర్తింపు:ఉద్యాన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**హైదరాబాద్ అక్షరకలం**





కూరగాయ రైతులను ప్రత్యేకంగా ప్రోత్సహించేందుకు కూరగాయల కిసాన్ ఐడి కార్డులు ఇస్తామని, తద్వారా వారికి లోన్లు, ప్రత్యేక మార్కెటింగ్ సాధ్యమని రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ శ్రీమతి షేక్ యాస్మిన్ భాష తెలిపారు. ప్రతి సంవత్సరం 50 ఎకరాల్లో కూరగాయలు విస్తీర్ణం పెంచేందుకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె అన్నారు. రాష్ట్రంలో కూరగాయ సాగును భారీగా ప్రోత్సహించడానికి కూరగాయలకే 215 కోట్ల రూపాయల బడ్జెట్ ప్రతిపాదించినట్లు తెలిపారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నుండి ఎంపిక చేసిన ఏడు జిల్లాల రైతు కూరగాయల రైతు వాలంటీర్లకు కూరగాయల సాగుపై ఏర్పాటు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 50 శాతం సబ్సిడీతో కూరగాయలు పందిర్లు, ఇతర ప్రధాన పనిముట్లు ఆర్ కె వి వై, ఎమ్ ఐ డి హెచ్ పథకాల కింద ఇస్తున్నట్లు తెలిపారు. యాంత్రికరణ కింద మినీ ట్రాక్టర్లు, పసుపు తవ్వే యంత్రాలు, బాయిలర్లు కలిపి మొత్తం 17 రకాల పరికరాలకు సబ్సిడీలు ఉన్నట్లు తెలిపారు. 2014-15 సంవత్సరాలలో 3 లక్షల ఎకరాల్లో ఉన్న కూరగాయల సాగు వివిధ కారణాలతో లక్ష ఎకరాలకు పడిపోయిందని, మళ్లీ ఆ మేర విస్తీర్ణం పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి కట్టుబడి ఉందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి కూరగాయలు దిగుమతి చేసుకొని వాడుకోవడం బాధగా ఉందని తెలిపారు. పంట మార్పిడి క్రింద కూరగాయలు, పప్పు దినుసులు వేసుకోవాలని తెలిపారు. సంవత్సరానికి 50,000 ఎకరాలతో, ఐదు సంవత్సరాలలో రెండున్నర లక్షల ఎకరాలతో కూరగాయల సాగు చేపట్టాలని తెలిపారు. రైతులు నమ్మకమైన రిజిస్టర్డ్ నర్సరీ నుంచి కూరగాయల నారు తీసుకోవాలని, అలాగే నిబంధనలు పాటించని నర్సరీలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. అంటు కూరగాయ మొక్కలు రైతులే స్వయంగా తయారు చేసుకునేందుకు అవసరమైన శిక్షణ యువ రైతులకు ఇస్తామన్నారు. విజయపథంలో ఉన్న రైతుల అనుభవాలు ప్రత్యక్షంగా చూసి నేర్చుకోవడానికి రైతులకు ఎక్స్పోజర్ విసిట్లు ఏర్పాటు చేస్తామని, బెంగళూరులోని ఐ హెచ్ ఆర్, బారామతిలోని మోడల్ సంస్థలకు రైతులను తీసుకెళ్తామన్నారు. పురుగుమందు అవశేషాలు లేని కూరగాయల పండించడం, పామ్ ఆయిల్ తోటల్లో అంతర పంటలుగా రైతులు కూరగాయలు కూరగాయలు వేసుకోవాలని సూచించారు. తక్కువ ఉత్పత్తి ఖర్చుతో, అధిక దిగుబడి పొందే పద్ధతులు, మల్టీ లేయర్ ఫామింగ్ పై రైతుల దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం నుంచి కోతుల బెడదను తగ్గించేందుకు సోలార్ ఫెన్సింగ్, ఆటోమేటెడ్ యంత్రాలు, టెక్నాలజీస్ ఎంత మంది రైతులకైనా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. సమగ్ర పురుగు, పోషక యాజమాన్యాలు రైతులు పాటిస్తే ఖర్చు తగ్గడంతో పాటు రసాయన అవశేషాలు లేని కూరగాయల ఉత్పత్తి సాధ్యమని ఉద్యాన శాఖ డైరెక్టర్ తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి మాట్లాడుతూ రైతులే స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులు ఉపయోగించి సేంద్రియ ఎరువులు తయారు చేసుకుని వాడితే పంట ఖర్చులు తగ్గించుకోవచ్చు అన్నారు. పంటలను దశలవారీగా మార్కెట్ కు అనుగుణంగా సాగు చేసుకుంటే కూరగాయల్లో ఉన్నంత లాభం వేరే పంటలలో ఉండదని తెలిపారు. కార్యక్రమంలో విస్తరణ సంచాలకు లు టి. సురేష్, కూరగాయల పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ అనిత కుమారి, ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రశాంత్, ఉద్యాన శాఖ జీణూ పద్మనాభ, ప్రొఫెసర్ పిడిగం సైదయ్య, అశ్విన్, శాస్త్రవేత్తలు, ఉద్యాన శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మరికల్‌లో హిందూ మహాసమ్మేళనం: నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక ;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మార్చ్,26)

నారాయణపేట జిల్లా,మరికల్ మండల కేంద్రంలోని సంత బజార్‌లో ఏప్రిల్ 9న హిందూ మహాసమ్మేళనం నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సమ్మేళనంలో హిందూ సమ్మేళనానికి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ సభ్యులు:గౌరవ అధ్యక్షుడు: చెన్నయ్యఅధ్యక్షుడు: వెంకటేశ్వర శర్మకార్యదర్శి: ముకుంద రెడ్డికోశాధికారి: విద్యాసాగర్ఉపాధ్యక్షులు: రఘుపతి రెడ్డి, ఆంజనేయులు, హనుమంతు, శ్రీరామ్, కురుమయ్యసహాయక కార్యదర్శులు: శ్రీకాంత్, అనిల్, నరేష్, నరేష్ (కోయిలకొండ రఘు)ఈ సమ్మేళనంలో మరికల్, అప్పంపల్లి, మాధవరం, పల్లెగడ్డ, ఇబ్రహీంపట్నం, పసుపుల, ఎలిగండ్ల తదితర గ్రామాల వాసులు పాల్గొంటారు.

# నారాయణపేట డీఈఓ: మోమినాపూర్ ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేశాం ;

అక్షర కలం,నారాయణపేట, జిల్లా రిపోర్టర్,(మార్చి 26:)



నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు ఆదేశాల మేరకు మద్దూరు మండలం ఎంపీహెచ్ఎస్ మోమినాపూర్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన తెలుగు ఉపాధ్యాయుడు స్వామి అనే వ్యక్తిని విధుల నుంచి సస్పెండ్ చేశామని డీఈఓ గురువారం ప్రకటించారు.ఎంక్వైరీ అధికారుల విచారణ నివేదిక ఆధారంగా ఈ చర్య తీసుకున్నట్లు డీఈఓ శ్రీ గోవిందరాజు తెలిపారు. "ఉపాధ్యాయుడు అనుచితంగా ప్రవర్తించాడు. విద్యార్థిని గురించి విచారణ జరిగి, నివేదిక మేరకు సస్పెన్షన్ జారీ చేశాం" అని ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సంఘటన జిల్లాలో విద్యా వ్యవస్థలో క్రమశిక్షణను నెలకొల్పేందుకు అధికారుల చర్యలకు ఉదాహరణగా మారింది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడవుతామని డీఈఓ స్పష్టం చేశారు.

# మహిళా సంఘం భవనానికి భూమిపూజ

కాంగ్రెస్ పాలనలో గ్రామాలకు అభివృద్ధి జోరు

కోయిలకొండ, మార్చి 26 (అక్షర కలం):

గ్రామీణ ప్రాంతాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని హనుమాన్ గడ్డ తండా సర్పంచ్ విస్లావత్ మాణిక్యమ్మ పేర్కొన్నారు. గురువారం గ్రామపంచాయతీ పరిధిలోని వడన్న చెరువు తండాలో మహిళా సంఘం భవన నిర్మాణానికి ఆమె భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్ శాఖ ఏఈ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాణిక్యమ్మ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ



పథకాలను అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ డైరెక్టర్ గోపాల్ నాయక్, ఉపసర్పంచ్ రాజు నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శి నిఖిల్, నాయకులు కొట్యా నాయక్, డీలర్ రాజు, రాములు, మాజీ ఎంపీటీసీ మహేందర్ నాయక్, కానుగుబండ తండా సర్పంచ్ సందీప్, పూల్ సింగ్, శంకర్, భీమయ్య, హనుమంతు, కథలయ్య, తుకారాం పాల్గొన్నారు.

# నాచారం సమస్యలపై జలమండలి ఈడీతో మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ భేటీ

ఉప్పల్, మార్చి 26 (అక్షర కలం):

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాచారం డివిజన్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ జలమండలి ఈడీ పంకజని సైనిక్‌పురి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాచారం డివిజన్‌లో భూగర్భ డ్రైనేజీ మరియు మంచినీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వివరించారు. కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో ఎమ్మెల్యే సహకారంతో మంజూరు చేసిన పలు అభివృద్ధి పనులు నెలలు గడుస్తున్నా ఇంకా ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గత కౌన్సిల్‌లో కార్పొరేటర్లకు కేటాయించిన కోటి రూపాయల బడ్జెట్‌లో భాగంగా 20 లక్షల రూపాయల నిధులను జలమండలికి ప్రతిపాదనలు పంపినప్పటికీ ఇప్పటివరకు మంజూరు కాలేదని తెలిపారు. శ్రీ రాఘవేంద్ర నగర్ ప్రాంతంలో మంచినీటి పైప్‌లైన్ 8 అడుగుల లోపల ఉండటంతో కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, పైప్‌లైన్ కారణంగా రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. వెంటనే పైప్‌లైన్ పనులు ప్రారంభించాలని కోరారు. మంజూరైన అన్ని పనులను తక్షణమే ప్రారంభించడంతో పాటు కార్పొరేటర్ బడ్జెట్‌లోని 20 లక్షల



రూపాయల నిధులను విడుదల చేసి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మాజీ కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై స్పందించిన జలమండలి ఈడీ పంకజ సమస్యలను సానుకూలంగా పరిగణించి త్వరితగతిన పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజా ఆరోగ్య సేవలపై కలెక్టర్ దృష్టి -- ప్రత్యేక వైద్య శిబిరాల తనిఖీ

సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..



ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలలో స్పెషలిస్ట్ వైద్యులతో నిర్వహిస్తున్న వైద్య స్క్రీనింగ్ శిబిరాలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి వివిధ విభాగాల పనితీరును



పరిశీలించారు.ఆసుపత్రిలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ నమోదు ప్రక్రియ, డేటా ఎంట్రీ, రోగుల వివరాల సేకరణ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, రోగులకు ఇబ్బందులు కలగకుండా ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్లను పెంచాలని, ఇంటర్నెట్ వేగాన్ని మెరుగుపర్చాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సూచించారు.అనంతరం ఓపీ విభాగాలు, సర్జికల్, స్త్రీ, పురుషుల మెడికల్ ఓపీలు, ఫార్మసీ డిస్పెన్సింగ్ యూనిట్, ఫార్మసీ స్టోర్స్, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, క్రిటికల్ కేర్ విభాగం తదితరాలను పరిశీలించి రికార్డుల నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.తదుపరి స్థానిక రైతు బజార్ సమీపంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, వందరోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఆర్‌బీఎస్‌కే నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు రక్తహీనత,కంటి, చెవి, దంత సమస్యలు, పోషకాహార లోపాలను గుర్తించి అవసరమైన చికిత్సకు రిఫర్ చేస్తున్నట్లు వైద్యులు కలెక్టర్ కు వివరించారు.అనంతరం మార్క్స్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి, స్పెషలిస్ట్ వైద్యులతో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాన్ని పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలు, హెల్త్ రికార్డుల నిర్వహణ, మెడికల్ ఆఫీసర్ గది, ఔషధ నిల్వ గది, ప్రయోగశాల తదితర విభాగాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.జిల్లాలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, డీసీహెచ్ఎస్ కవిత, డాక్టర్ శశాంక్ తదితర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్ చేయరాదు: ధన్వాడ ఎస్పై వెంకటేష్ గౌడ్ ;

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు ...



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మార్చ్,26)

ధన్వాడ ప్రభుత్వ పాఠశాలలో ఎస్పై వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మైనర్‌లు వాహనాలు నడపకూడదని, త్రిబుల్ రైడింగ్ చేయకూడదని, ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని విద్యార్థులకు వివరించారు. అలాగే ఇంటి నుండి బయటకు వెళ్లే సమయంలో తమ తండ్రి లేదా అన్నలకు హెల్మెట్ ధరించాలని చెప్పాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పై వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ... మైనర్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఇది చట్టపరంగా కూడా నేరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త పడాలని సూచించారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# హన్వాడలో సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

రూ.15.50 లక్షలతో పనుల ప్రారంభం -- గ్రామాభివృద్ధే లక్ష్యం: మహేందర్

హన్వాడ, మార్చి 26. అక్షర కలం :

హన్వాడ మండల కేంద్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో అడుగు పడింది. జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.15.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై శుభారంభం చేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ, గతంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా రూ.6 కోట్ల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు నిర్మించడం జరిగిందని, అలాగే బిటి రోడ్లు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వారి ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో కనీస మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని చెప్పారు. ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వంటి సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థ నాయకత్వంలో, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజల అవసరాలు, అభీష్టాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు చేర్చడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఈ. సుధాకర్, ఉప సర్పంచ్ అంజమ్మ, రాములు, వార్డ్ సభ్యులు కృష్ణయ్య గౌడ్, దాసరి వెంకటయ్య, బత్తుల శీను, బైకని వెంకటేష్, ఎం. చంద్రశేఖర్ గౌడ్, నెత్తికోపుల సత్యం, ఈ. నరేందర్ తదితర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# నిన్న మాట... నేడు అమలు! 22 గంటల్లోనే '5 భోజనశాల'కు నూతన షెడ్

మహబూబ్‌నగర్, మార్చి 26 (అక్షరకలం):

పేదల ఆకలి తీర్చే '?5 భోజనశాల'కు సరైన వసతి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించిన డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి (ఎంఎస్ఆర్) తన మాటను నిలబెట్టుకున్నారు. నిన్న ఇచ్చిన హామీని నేడు నెరవేర్చుతూ కేవలం 22 గంటల్లోనే నూతన షెడ్‌ను నిర్మింపజేసి ప్రారంభించడం విశేషంగా నిలిచింది. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ఈ భోజనశాలలో వర్షం, ఎండల వల్ల భోజనం చేసేందుకు వచ్చిన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతుండగా, ఈ సమస్యపై స్పందించిన ఎంఎస్ఆర్ తక్షణమే అధికారులను అప్రమత్తం చేశారు. వేగవంతమైన చర్యలతో రాత్రింబవళ్లు పనిచేసి కొత్త షెడ్ నిర్మాణాన్ని పూర్తి చేయించారు. నూతనంగా ఏర్పాటు చేసిన షెడ్‌ను మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ ఎంఎస్ఆర్, ముడా చైర్మన్





లక్ష్మణ్ యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి తదితరులు ప్రారంభించారు. అనంతరం వారు స్వయంగా ప్రజలకు భోజనం వడ్డించి, సామాన్యులతో కలిసి భోజనం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, '?5 భోజనశాల' పేదలు, కార్మికులు, నిరుపేదలకు అక్షయపాత్రలా మారిందని, ఇలాంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూర్ రవి, మైత్రి యాదయ్య, రాములు, కార్పొరేటర్లు మోసిన్, ప్రవీణ్ కుమార్, కిషన్ నాయక్, రమేష్ రెడ్డి, పెద్ద గొల్ల నర్సింహులు, సందీప్, గూడెం ఆంజనేయులు, సంజీవ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్

పెద్ద శంకరంపేట్: మార్చి 26 ( అక్షర కలం)

పెద్ద శంకరంపేట్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమగ్ర వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన వైద్య సేవల నిర్వహణను పరిశీలించి ప్రజలకు అందుతున్న చికిత్సలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.శిబిరంలో గైనకాలజిస్ట్, పీడియాట్రిషన్, ఆప్తమాలజిస్ట్ సేవలు అందిస్తూ మహిళలు చిన్నపిల్లలు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.. ఆశా వర్కర్ల ద్వారా అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వైద్యుల వద్దకు తీసుకురావాలని సూచించారు. పోషకాహారం లోపం ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి ఆరోగ్యక పరిస్థితిని మెరుగుపరచాలని పేర్కొన్నారు .క్యాన్సర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి అవసరమైన రోగులను ఉన్నత వైద్య సేవల కోసం ఎంజీఎం ఆసుపత్రికి రిఫర్ చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా పెద్ద శంకరంపేట్ పీహెచ్సీని ఎమ్మెల్యే సంజీవరెడ్డి చొరవతో సిఎస్సి గా అప్గ్రేడ్ చేసే దిశగా



చర్యలు కొనసాగుతున్నాయని దీనికి తెలంగాణ వైద్య పరిషత్ సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగం రేణుక, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నవ్య, డాక్టర్ షర్ఫుద్దీన్, హెచ్ఈఓ యాదయ్య, సూపర్వైజర్ రమణంబాయి, హెల్త్ అసిస్టెంట్ సాయిలు, డాక్టర్లు సునీల్, కవిత, వసంత ఇతర స్పెషలిస్టు వైద్యులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955